# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
27-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 67

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# నేడు మహానాడు!

మహానాడు.. తెలుగుదేశం పార్టీకి పండుగ. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి పండగ వాతావరణం లో నిర్వహించుకోవడం ఒక సంప్రదాయం. ప్రతి సంవత్సరం మే 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడుకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. కానీ ఈ సంవత్సరం నిర్వహించబోతున్న మహానాడుకు ఒక ప్రత్యేకత ఉంది.




**అట్టహాసానికి భిన్నంగా హైబ్రిడ్ విధానంలో..**

**దుబారా ఖర్చు తగ్గించేందుకు తొలిసారిగా డిజిటల్ రూపంలో..**

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:గతానికి భిన్నంగా హైబ్రిడ్ మోడల్ విధానంలో జరుగుతుండడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాదు. అన్ని పార్టీల్లోనూ ఈ మహానాడు నిర్వహణ ఎలా ఉంటుంది అనే ఆసక్తి కనిపిస్తోంది.

**ఆర్భాటాలకు దూరంగా:** ఈ ఏడాది నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ హై కమాండ్ నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా ప్రారంభమయ్యాయి.

2లో

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు పోలీస్ రక్షణ!

ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రభుత్వం

వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టిన జనసేన

అయినా కొనసాగుతున్న రగడ

గత కొద్దిరోజులుగా ఏపీ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారారు ప్రొఫెసర్ నాగేశ్వర్. రాజకీయ విశ్లేషకుడిగా తనదైన ముద్ర వేసుకున్న ఆయన ఇటీవల చేసిన కామెంట్స్ పొలిటికల్ వర్గాల్లో దుమారం రేపాయి. ఏపీలో ప్రస్తుతం టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నడుస్తున్న సంగతి తెలిసిందే. అందులో బిజెపితో జనసేన కీలక భాగస్వామిగా ఉన్నాయి. ఎన్డీఏలో సైతం తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా కొనసాగుతోంది.



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** అయితే ప్రొఫెసర్ నాగేశ్వర్ జగన్ నమ్మదగిన మిత్రుడు అని.. చంద్రబాబు తాత్కాలిక మిత్రుడు అని.. జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయమన్న పవన్ కళ్యాణ్ కు క్లాస్ పీకినట్లు చెప్పుకొచ్చారు. ఏపీ రాజకీయాల్లో అది తీవ్ర దుమారం రేపింది. జన సైనికులు మండిపడ్డారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. జనసేన సైతం ఇక్కడితో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టినట్లు ప్రకటించింది.

- మిగతా 2వ పేజీలో



2లో

## వైసీపీ నేత తోపుదుర్తి అరెస్ట్!

యువకుడి అనుమానాస్పద మృతికి కారణమైనందుకు..

బెదిరించడంతో బాధితుడి ఆత్మహత్య

అనంతపురం జిల్లాలో సంచలనం

## తెలంగాణలో ఇందిరమ్మ జీవిత బీమా!



తెలంగాణలో రేవంత్ సర్కార్ దూకుడు మీద ఉంది. దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా ఒక బీమా పథకాన్ని ప్రారంభించనుంది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేలా..

రేషన్ కార్డు ప్రామాణికం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఈ బీమా పథకం విధివిధానాలను ఖరారు కోసం క్యాబినెట్ సబ్ కమిటీ అత్యవసరంగా సమావేశం కానుంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ బీమా పథకంతో కాంగ్రెస్ సర్కార్ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. కచ్చితంగా ప్రజల్లోకి వెళ్లి 2028 ఎన్నికలకు ఇదో సానుకూల అంశంగా మారుతుందని నమ్ముతోంది.

- మిగతా 2వ పేజీలో

## సిక్కోలులో రామ్మోహన్ నాయుడు కు చెక్!

సరైన అభ్యర్థిని బరిలో దించే పనిలో జగన్మోహన్ రెడ్డి

ఈసారి పక్కా సామాజిక వర్గం లెక్కతో..



**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాలపై జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

3లో

## మెట్రో రెండో దశకు గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్ మెట్రో విషయంలో కీలక పరిణామం. మెట్రో రెండో దశ పై వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇటువంటి సమయంలో విస్తరణ కోసం జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఒక భారీ ఆర్థిక లావాదేవీ తాజాగా పూర్తయింది. మెట్రో ప్రాజెక్టు రిఫైనన్సింగ్ కోసం రూ. 13,527 కోట్ల టర్మ్ లోన్ ఒప్పందంపై irfc, హైదరాబాద్ మెట్రో రైల్ సంతకాలు చేశాయి.

ఆర్థిక ఆటంకాలను దాటుకుంటూ సరికొత్త రుణ ఒప్పందం

రూ. 13,527 కోట్ల టర్మ్ లోన్ ఒప్పందంపై ఐఆర్‌ఎఫ్‌సి, హైదరాబాద్ మెట్రో రైల్ సంతకం

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** దేశంలో అర్బన్ ట్రాన్సిట్ రంగంలో ఇది అతి పెద్ద రిఫైనన్సింగ్ లావాదేవీలలో ఒకటి. తద్వారా హైదరాబాద్ మెట్రో రెండోదశ విస్తరణకు ఇదో మంచి అవకాశం.

- మిగతా 2వ పేజీలో





## రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్!

బీసీ యువనేతకు టిడిపి హై కమాండ్ అవకాశం

లోకేష్ టీం కు ప్రాధాన్యం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా రాజ్యసభకు వినిపిస్తోంది. రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ పదవులకు సంబంధించి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఉత్తరాంధ్ర నుంచి బీసీ వర్గానికి చెందిన యువ నాయకుడు చింతకాయల విజయ్ పేరును హై కమాండ్ సీరియస్ గా పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయనకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా బీసీలకు పెద్దపీట వేస్తున్నామన్న సంకేతాలు ఇచ్చేందుకు హైకమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

చాలాకాలంగా తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందిస్తూ వస్తున్నారు చింతకాయల విజయ్. అందుకే నాయకత్వం ఆయన పేరును పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం.

**మంచి నేపథ్యం..**

ఏపీ రాజకీయాల్లో చింతకాయల అయ్యన్నపాత్రుడు

2లో

## 'గోదావరి' ప్రక్షాళన పై పవన్ ఫోకస్!



కాలుష్యకోరల నుంచి నదికి విముక్తి

ఆరు నెలల్లో మాస్టర్ ప్లాన్

గత మూడు రోజులుగా పుష్కర ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం నిరంతర పర్యవేక్షణ

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వచ్ఛ గోదావరి దిశగా అడుగులు వేస్తున్నారు. గోదావరి ప్రక్షాళనకు నడుం బిగించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు నిర్వహిస్తున్న

2లో



## తృణముల్ కాంగ్రెస్‌లో భారీ సంక్షోభం!

కమలం గూటికి 20 మంది లోక్సభ సభ్యులు

8 మంది రాజ్యసభ సభ్యులు సైతం

జూన్ మొదటి వారంలో టిఎంసి కి పెను విపత్తు

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్కు ఎదురైన పరాభవం ఆ పార్టీ పునాదులను సైతం కదిలిస్తోంది. రోజురోజుకు మమతా పార్టీలో అంతర్గత సంక్షోభం ముదురుతోంది. ఓటమి ప్రభావం ఇప్పుడు పార్లమెంటులో ఆ పార్టీ ఉనికిపై పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ పార్టీకి లోక్ సభలో ఉన్న 29 మంది ఎంపీల్లో.. దాదాపు 20 మంది ఎంపీలు

2లో



# తెలంగాణలో ఇందిరమ్మ జీవిత బీమా!





(మొదటి పేజీ తరువాయి)

**బడ్జెట్లో ప్రకటన..**

తెలంగాణ బడ్జెట్లో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రకటించారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది ఈ పథకం ద్వారా. కుల, మత, పేద, ధనిక అనే తేడాలు లేకుండా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. కుటుంబ పెద్ద లేదా సంపాదించే వ్యక్తి అకాస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదని మానవీయ కోణంలో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. దీనికోసం బడ్జెట్ లో సుమారు 4వేల కోట్లు కేటాయించారు.

**క్యాబినెట్ సబ్ కమిటీ..**

ఈ పథకం అమలు చేసేందుకు గాను, మార్గదర్శకాలు రూపొందించేందుకుగాను క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ అత్యవసరంగా భేటీ కానుంది. ఉన్నతాధికారుల సైతం ఈ సమావేశంలో పాల్గొంటారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వంటి భాగస్వామ్య సంస్థలతో చర్చించి నిర్ణయాలు తీసుకొనున్నారు. అంతకుముందు మార్గదర్శకాలు కూడా రూపొందించనున్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తింపజేసే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకాన్ని సమగ్రంగా అమలు చేస్తే 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి మరోసారి కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు ఆదరిస్తారని నమ్ముతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# 'గోదావరి' ప్రక్షాళన పై పవన్ ఫోకస్!

(మొదటి పేజీ తరువాయి)



సంగతి తెలిసిందే. అయితే పుష్కరాల నిర్వహణ తన భుజస్కందాలపై వేసుకున్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అందులో భాగంగా కొత్త రెండు రోజులుగా గోదావరి పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కేవలం రేవులు కట్టడం, రంగులు వేయడం వంటి తాత్కాలిక పనులకు పరిమితం కాకుండా.. గోదావరి నదిని కాలుష్య కూరల నుంచి శాశ్వతంగా విముక్తి కల్పించడమే అసలు లక్ష్యం అని ప్రకటించారు.

**మూడు రోజులుగా పరిశీలన..**

గోదావరి పుష్కర ఏర్పాట్ల పర్యవేక్షణకు గాను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజమండ్రి వచ్చారు. గత మూడు రోజులుగా నిరంతర పర్యటనలు చేస్తూ క్షేత్రస్థాయిలో పనుల పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. ప్రధానంగా గోదావరి కాలుష్యాన్ని నియంత్రించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా రాబోయే ఆరు నెలల కాలంలో గోదావరి జలాల నాణ్యతలో కంటికి కనిపించే మార్పులు రావాలని డెడ్లైన్ విధించారు. పరిశ్రమలు కచ్చితంగా జీరో డిస్చార్జ్ విధానాన్ని పాటించాలని.. ఆంధ్ర పేపర్ మిల్స్ వంటి పెద్ద సంస్థల వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. నది తీరంలోని 285 పంచాయితీల అభివృద్ధి, కాలుష్య నియంత్రణకు తన పరిధిలోని పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటన చేశారు. నిధుల కొరత లేకుండా పనులు నిరంతరాయంగా జరిపించాలని అధికారులను ఆదేశించారు.

**భారీగా నిధులు కేటాయింపు..**

గోదావరి నదిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని చూస్తున్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. పర్యావరణ శాఖ మంత్రిగా తనకున్న అధికారాలను వాడుకుంటూ కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్సిపి నిధులు రూ. 416 కోట్లతో అత్యాధునిక మురుగునీటి శుద్ధి ప్లాంట్లు నిర్మించి.. శాశ్వతంగా క్లీన్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. కేవలం పుష్కరాలు మాత్రమే కాదు.. అటు తరువాత కూడా నది స్వచ్ఛత అనేది తరతరాలకు నిలిచిపోయే ఒక వరంలా ఉండాలని చూస్తున్నారు. ఈ ఆరు నెలల కాలంలో గోదావరి కాలుష్యం అదుపులోకి వచ్చి.. నది ప్రక్షాళన విజయవంతం అయితే పవన్ కళ్యాణ్ కచ్చితంగా చరిత్రలో నిలిచిపోతారు. గతంలో గోదావరి నదిని కాలుష్యం భారీ నుంచి కాపాడేందుకు చాలామంది ప్రయత్నించారు. కానీ సక్సెస్ కాలేదు. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. చూడాలి ఎంతవరకు సక్సెస్ అవుతారు.

# వైసీపీ నేత తోపుదుర్తి అరెస్ట్!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అరెస్టు పర్వం మళ్ళీ ప్రారంభం అయింది. అనంతపురం జిల్లాలో వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజశేఖర్ రెడ్డి అరెస్టయ్యారు. ఓ యువకుడి అనుమానాస్పద మృతి, ఆత్మహత్య వెనుక రాజశేఖర్ రెడ్డి ఉన్నారన్న అభియోగం మేరకు మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు జైపాల్ రెడ్డి అనే నేతను కూడా అరెస్టు చేశారు పోలీసులు. దీంతో అనంతపురం జిల్లాలో ఒక్కసారిగా కలకలం చోటు చేసుకుంది. గతంలో జిల్లాలో తీవ్ర కలకలం రేపిన తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనుమానాస్పద మృతి కేసుకు సంబంధించి పక్కా ఆధారాలతోనే ఈ ఇద్దరి అరెస్టు జరిగినట్లు తెలుస్తోంది.

**గత ఏడాది అనుమానాస్పద మృతి.**

గత ఏడాది తోపుదుర్తి గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి అనే యువకుడు రైల్వే పట్టాలపై తీవ్ర గాయాలతో కనిపిస్తూ మృతి చెందాడు. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వర్గంపై, వారి రాజకీయ విధానాలపై మహేశ్వర్ రెడ్డి సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు పెట్టాడు. ఈ కారణంగా మాజీ ఎమ్మెల్యే సోదరుడు రాజశేఖర్ రెడ్డి సదరు యువకుడిని తీవ్రంగా మందలించారు. ప్రాణభయం కలిగేలా బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై మృతుడి తండ్రి మలిరెడ్డి అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి బెదిరింపుల వల్లే భయపడిపోయే తన కుమారుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.

**లాబ్ నివేదికలో నిర్ధారణ..**

రైల్వే పోలీసులతో పాటు అనంతపురం రూరల్, రాప్తాడు పోలీసులు సంయుక్తంగా విచారణ చేపట్టారు. మృతుడి తండ్రి మలిరెడ్డి సమర్పించిన ఫిర్యాదు తో పాటు రాజశేఖర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడినట్లు చెబుతున్న కొన్ని వీడియో, ఆడియో రికార్డులను, డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డిజిటల్ సాక్షాదారాలను పరిశీలించి ముంబైలోని సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. అయితే ఆ వాయిస్ రికార్డింగ్ లు రాజశేఖర్ రెడ్డి వేనని ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో పోలీసులు ఈ అరెస్టులు ప్రారంభించారు. ఆ ఇద్దరినీ అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. అనంతరం జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. అయితే ఈ అరెస్టులతో అనంతపురం జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

# తృణముల్ కాంగ్రెస్‌లో భారీ సంక్షోభం!

ఇప్పటికే కమలం గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు ఎంపీలు బిజెపిలోకి వస్తే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని కేంద్ర ప్రజలకు తెలుసు. అందుకే ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి రక్షణ పొందేందుకు అసమతి ఎంపీలు ఒకపక్క వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

**చీలిక అనివార్యం..**

తృణమూల్ కాంగ్రెస్ లో చీలిక అనివార్యంగా మారుతోంది. బిజెపిలోకి వెళ్లి తమ రాజకీయ ఇబ్బందులను అధిగమించాలని భావిస్తున్నారు ఆ పార్టీ ఎంపీలు. చట్ట ప్రకారం అనర్హత వేటు పడకుండా ఉండాలంటే మూడింట రెండు వంతుల మంది సభ్యులు ఏకతాటి పైకి రావాల్సి ఉంటుంది. ఈ లెక్కన 19 నుంచి 20 మంది ఎంపీలను ఒకేసారి బిజెపిలో విలీనం చేయడం ద్వారా సాంకేతిక ఇబ్బందులు అధిగమించాలని వారు భావిస్తున్నారు. మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలకు అత్యంత సన్నిహితులుగా భావించే కొంతమంది సీనియర్ నేతలు కూడా ఈ తిరుగుబాటు జాబితాలో ఉండడం పార్టీ అధిష్టానాన్ని కోలుకోలేని దెబ్బతీసింది.

**8 మంది రాజ్యసభ సభ్యులు..**

ఒక్క లోక్సభ సభ్యులే కాదు.. రాజ్యసభ సభ్యులు సైతం తృణమూల్ కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆ పార్టీకి 13 మంది రాజ్యసభ సభ్యుల బలం ఉంది. అయితే ఓ 8 మంది రాజ్యసభ సభ్యులు బిజెపి వైపు చూస్తున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. జూన్ మొదటి వారంలోనే తృణమూల్ కాంగ్రెస్ నుంచి బిజెపికి భారీ వలసలు ఉండవచ్చు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ఒకేసారి ఇంతటి పెద్ద ఎత్తున తిరుగుబాటు రావడం చిన్న విషయం కాదు. జాతీయ రాజకీయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ఏ స్థాయిలో దూకుడు ప్రదర్శించిందో.. ఇప్పుడు అదే దూకుడుతో చతికల పడింది. జాతీయస్థాయిలో సైతం తృణమూల్ కాంగ్రెస్ ప్రభావం గణనీయంగా తగ్గుముఖం పడుతుంది. పార్టీని కాపాడుకునేందుకు మమతా బెనర్జీ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో క్యాడర్ను కాపాడుకునే ప్రయత్నంలో ఉండగా.. పార్టీలో సీనియర్ నేతలు అసమ్మతి రాజేయడం ఆ పార్టీకి మరింత బలహీనంగా మారుస్తోంది. జూన్ మొదటి వారంలో ఎన్నడూ లేని సంక్షోభాన్ని మమతా పార్టీ ఎదుర్కొనడం ఖాయంగా కనిపిస్తోంది. బిజెపి వేస్తున్న పాచికల నుంచి టీఎంసీ బయట పడుతుందా? లేదా? అన్నది చూడాలి.

# శివరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

## ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ

## వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు

న్యూఢిల్లీ,మే 26: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

# మెట్రో రెండో దశకు గ్రీన్ సిగ్నల్!

**తగ్గిన ఆర్థిక భారం...**



ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో మొదటి దశ 69.2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మూడు కారిడార్లలో 57 స్టేషన్లో విస్తరించి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద పిపిపి మోడల్ మెట్రో ప్రాజెక్టుల్లో ఒకటి. రోజుకు ఐదు లక్షలకు పైగా ప్రయాణికులు సేవలు అందిస్తున్నారు. ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పాత అప్పులను తక్కువ వడ్డీరేట్లకు రి ఫైనాన్స్ సింగ్ చేయడం ద్వారా ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది. ఇది మెట్రో నిర్వహణకు మరింత మెరుగుపరచడమే కాకుండా.. సంస్థ ఆర్థిక స్థితిగతులను మరింత పటిష్టం చేయనుంది.

**ఆర్థికంగా కుదురుబాటు..**

హైదరాబాద్ మెట్రో మొదటి దశ ఆర్థికంగా కుదుటపడింది. ఇప్పుడు అందరి దృష్టి రెండో దశపై పడింది. మెట్రో విస్తరణ కోసం నిధుల సమీకరణ ఎలా ఉంటుందని అనుమానం అందరిలోనూ ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో అతీటషె వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థ భారీ రుణాన్ని అందించడం ఒక సానుకూల పరిణామం. మొదటి దశ రి ఫైనాన్స్ ద్వారా విడుదలైన ఆర్థిక వెసులుబాటుతో రెండో దశ పనులకు నిధులు కేటాయింపు, బ్యాంకుల నుంచి కొత్త రుణాలు పొందడం ప్రభుత్వానికి సులభతరం కానుంది. నిజంగా ఇది హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు గుడ్ న్యూస్. ఈ లావాదేవీ అనేది ఒక ఆర్థిక ఒప్పందం మాత్రమే కాదు. వికసిప్ భారత్ లక్ష్యంలో భాగంగా సుస్థిర పట్టణ రవాణా వ్యవస్థలను ప్రోత్సహించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబద్ధతకు నిదర్శనం.

**లక్షలాదిమందికి ప్రయోజనం..**

లక్షలాదిమంది ప్రజలకు కాలుష్య రహిత, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడంలో హైదరాబాద్ మెట్రో కీలకపాత్ర పోషిస్తూ వస్తోంది. భవిష్యత్తులో కేవలం జంట నగరాల కే కాకుండా తెలంగాణలోని మిగతా ప్రాంతాలకు సైతం ఈ మెట్రో విస్తరణ కానుంది. దాదాపు 13,500 కోట్ల రూపాయలకు పైగా జరిగిన ఈ ఒప్పందంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు కొత్త పుంతలు తొక్కనుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కి.. పూర్తిస్థాయి లాభాల బాటలో పయనించనుంది. నగరం నలుమూలల మెట్రో కూత వినిపించేలా ఈ విస్తరణ జరగనుంది. నిజంగా తెలంగాణ రాష్ట్రం తో పాటు భాగ్య నగరానికి ఇదో గేమ్ చేంజర్ అవుతుంది.

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు పోలీస్ రక్షణ!

**తెలంగాణ నేతల మద్దతు..**



అయితే ఏపీలో ప్రొఫెసర్ నాగేశ్వర్ కు జరిగిన అవమానం పై తెలంగాణ నేతలు కేటీఆర్, కవిత మండిపడ్డారు. ఏపీలో తెలంగాణపై జరుగుతున్న దాడిగా చిత్రీకరించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారంటూ కవిత మండిపడ్డారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్ కు రక్షణ కల్పించడం విశేషం. ఆయన ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు పోలీసులు సెక్యూరిటీగా ఉంటున్నారని కుటుంబ సభ్యులు మీడియాకు చెప్పారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఎపిసోడ్ ముగిసింది అనుకుంటున్న తరుణంలో తెలంగాణలో నేతలు భిన్నంగా స్పందించారు. బిజెపి నేత మురళీధర్ రావు సైతం తన వ్యాఖ్యలు తీసుకున్నాక తర్వాత కూడా ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసు నమోదు తగదని చెప్పారు. అయితే అటు తెలంగాణలో మిగతా పార్టీలు ప్రొఫెసర్ నాగేశ్వర్ విషయంలో స్పందించడంతో.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆయనకు రక్షణ ఏర్పాటు చేయడం విశేషం.

**హైదరాబాద్కు పోలీస్ టీం?**

ఏపీలో ప్రొఫెసర్ నాగేశ్వర్ పై మూడు కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన అరెస్ట్ తప్పకుండా జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. హైదరాబాద్ ఓ పోలీస్ టీం వచ్చిందన్న ప్రచారం జరుగుతోంది. కానీ ఆయన అరెస్టుపై ఏపీ పోలీసులు ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదైనా చర్యలు తీసుకోవాలంటే ముందుగా నోటీసులు ఇస్తారని భావిస్తున్నారు. కానీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు అరెస్ట్ భయం పట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తెలంగాణ పోలీసులు సెక్యూరిటీ ఇవ్వడం విశేషం. మరోవైపు న్యాయవాదులను సైతం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు జనసేన ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టినట్లు ప్రకటించినా.. హైదరాబాదులో మాత్రం ఈ ఎపిసోడ్ నడుస్తుండడం విశేషం.

# నేడు మహానాడు!



అయితే పశ్చిమ ఆసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో పొదుపు మంత్రం పాటించాలని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఇటువంటి సమయంలో అట్టహాసంగా, కోట్లాది రూపాయల ఖర్చుతో మహానాడు నిర్వహించడం అనేది సరైన పద్ధతి కాదని చంద్రబాబు భావించారు. అందుకే ఖర్చు తగ్గించుకొని హైబ్రిడ్ మోడల్ విధానములో మహానాడు జరుపుకోవాలని నిర్ణయించారు. సాధారణంగా మహానాడు అంటే ఏదో ఒక జిల్లాలో ప్రతినిధుల సభతో పాటు లక్షలాది మంది కేడర్ తో నిర్వహించే భారీ బహిరంగ సభ. కానీ ఈసారి టిడిపి హైబ్రిడ్ మోడల్ ను ఎంచుకుంది. అమరావతి పార్టీ కార్యాలయంలో పరిమిత సంఖ్య లో ప్రతినిధుల తో భౌతిక సమావేశం జరుగుతుంది. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా డిజిటల్ కనెక్టివిటీ ని ఏర్పాటు చేస్తారు. క్షేత్రస్థాయి కార్యకర్త తన సొంత ప్రాంతంలో ఉంటూనే మహానాడు వేదికపై జరిగే చర్చల్లో పాల్గొనడం ఈ విధానం ముఖ్య ఉద్దేశం. పూర్తి టెక్నాలజీతో నిర్వహించే మహానాడు ఇది.

**గణనీయంగా తగ్గనున్న ఖర్చు..**

సహజంగా తెలుగుదేశం మహానాడు అంటేనే అట్టహాసంగా జరుగుతుంది. జనాలను తరలించేందుకు, భోజన వసతులకు కోట్లాది రూపాయలు ఖర్చు జరుగుతూ ఉంటుంది. హైబ్రిడ్ మోడల్ ద్వారా ఆ ఖర్చును గణనీయంగా తగ్గించి.. ఆ నిధులను పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి వాడుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. కేవలం వేల సంఖ్యలో ప్రతినిధులు మాత్రమే కాకుండా.. డిజిటల్ మాధ్యమాల ద్వారా లక్షలాదిమంది కార్యకర్తలకు ఏకకాలంలో పార్టీ దిశా నిర్దేశం చేయనుంది.

# సిక్కోలులో రామ్మోహన్ నాయుడు కు చెక్!

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి సరైన అభ్యర్థులను రంగంలోకి దించడం ద్వారా గెలుపు బాట పట్టాలని భావిస్తున్నారు. ప్రధానంగా పార్టీ ఆవిర్భావం నుంచి గెలవని నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగా శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈసారి ఎలాగైనా కింజరాపు రామ్మోహన్ నాయుడు హవాకు చెక్ పెట్టాలని భావిస్తున్నారు. అందుకే కొత్త అభ్యర్థిని రంగంలోకి దించాలని చూస్తున్నారు. సామాజిక సమీకరణలకు పెద్దపీట వేస్తూ ఒక కొత్త అభ్యర్థిని పోటీలో దించాలని గట్టిగానే ప్రయత్నాల్లో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి. ప్రధానంగా యువనేతలను ఈసారి ఎలాగైనా రంగంలోకి దించి రామ్మోహన్ నాయుడును ఓడించాలని చూస్తున్నారు.

### హ్యాట్రిక్ విజయంతో..

శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. గత మూడుసార్లు ఆయన బరిలోకి దిగి ఘనవిజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మూడోసారి గెలిచిన రామ్మోహన్ నాయుడు మోదీ మంత్రివర్గంలో కీలకమైన పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. తండ్రి ఎర్రం నాయుడు అకాల



మరణంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు రామ్మోహన్ నాయుడు. తొలిసారిగా 2014 ఎన్నికల్లో గెలిచారు. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం నిలబడగలిగారు. 2024 ఎన్నికల్లో విజయం సాధించడంతో కేంద్ర మంత్రిగా అవకాశం దక్కింది. అయితే తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్న రామ్మోహన్ నాయుడు కు చెక్ పెట్టాలంటే బలమైన నేతను రంగంలోకి దించాల్సిన అవసరం ఉందని జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

### ఆ రెండు కుటుంబాల నుంచి..

వచ్చే ఎన్నికల్లో తమ్మినేని కుటుంబం నుంచి కానీ... ధర్మాన కుటుంబం నుంచి గాని పోటీ చేయించాలని జగన్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. 2014లో రెడ్డి శాంతి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆమె తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళా నేత. 2019 ఎన్నికల్లో దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేశారు వైసీపీ అభ్యర్థిగా. ఆయన కాళింగ సామాజిక వర్గానికి చెందిన నేత. 2024 ఎన్నికల్లో మరో కాళింగ సామాజిక వర్గానికి చెందిన పేరాడ తిలక్ ను రంగంలోకి దించారు జగన్మోహన్ రెడ్డి. అప్పుడు కూడా ఓటమి ఎదురయింది. ఒకసారి కాపు, రెండుసార్లు కాలింగ సామాజిక వర్గానికి చెందిన నేతలను రంగంలోకి దించిన ఫలితం లేకపోయింది. అందుకే ఈసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన ధర్మాన కుటుంబం నుంచి ఒకరిని రంగంలోకి దించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గం పై ప్రత్యేక ఫోకస్ చేశారు. అయితే రాజకీయాలకు అతీతంగా కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం పార్లమెంటు స్థానం పరిధిలో బలం పెంచుకుంటూ వస్తున్నారు. ఆయనను ఢీకొట్టడం అంత సులువు కాదు. ఈ విషయం సీనియర్ నేతగా ఉన్న ధర్మాన ప్రసాదరావుకు తెలుసు. అయితే జగన్మోహన్ రెడ్డి విన్నపాన్ని సీనియర్ నేత ఒప్పుకుంటారా? లేదా అన్నది చూడాలి.

# జన గణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

## హౌస్ లిస్టింగ్ ప్రక్రియను, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 26:** జిల్లాలో జన గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు సూచించారు. జన గణనలో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను మంగళవారం కంది మండలం ఇంద్రకరన్ గ్రామంలో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగిని ఐడీ కార్డును పరిశీలించి, ఇప్పటివరకు హౌస్ లిస్టింగ్ ఎంత శాతం పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. స్వీయ గణన చేసుకున్న వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి స్థాయిలో నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. జన గణన కోసం వెళ్లే ప్రతి ఎన్యూమరేటర్ క్యూ ఆర్ కోడ్ తొ జారీ చేసిన ఐడీ కార్డును తప్పనిసరిగా ధరించాలని కలెక్టర్



సూచించారు. సెన్సస్ ప్రక్రియ ఎంతో ప్రాధాన్యత కలిగినదని, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైస్ మిల్లుకు తరలించిన నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్, రైతుల ఖాతాల్లో జమ చేసిన చెల్లింపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించి, అక్కడ ఆలస్యం లేకుండా అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం రవాణాకు లారీల కొరత లేకుండా చూడాలని, మిల్లుల వద్ద ధాన్యం లోడుతో లారీలు నిలిచిపోకుండా పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయి పర్యవేక్షణతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట డి టి సి ఎస్ విజయలక్ష్మి ఉన్నారు.

# వ్యక్తి జీవితంలో అన్నిటికంటే పెద్ద ఆస్తి విద్యా : కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి







**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు**

**కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్**

**విద్యా వైద్యం కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తా**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** నిరుపేద కుటుంబాల్లో చదువుకునే పేద విద్యార్థులకు అండగా సుశీలమ్మ ఫౌండేషన్ ఉంటుందని ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి అన్నారు..2026 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యములో మొదటి 25 వేలు,ద్వితీయ 15 వేలు,తృతీయ 10 వేల రూపాయలు 63 ప్రభుత్వ పాఠశాల 192 మంది విద్యార్థులకు 32 లక్షల 20 వేల రూపాయలు ఆయా గ్రామాల సర్పంచులు,ప్రిన్సిపాల్ , విద్యాధికారులతో కలిసి అందజేశారు..ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారం ముఖ్యం అని,మేము చేసే ఈ సహాయంతో మీరు వృద్ధి చెంది ఎంతో మందికి సహాయపడాలి అని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేసే అదృష్టం కలిగించిన భగవంతుడికి రుణపడి ఉంటానని అన్నారు.రానున్న రోజుల్లో విద్యకు వైద్యానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..పేద విద్యార్థుల కోసం బడ్జెట్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థులు కష్టపడి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు.మాజీ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ దోటీ నారాయణ, ఎంఈవో తల్లమల్ల మల్లేశం,మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ మండలాల విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్!

(మొదటి పేజీ తరువాయి)

ది ప్రత్యేక స్థానం. సుదీర్ఘకాలం ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న అయ్యన్నపాత్రుడు అప్రతిహత విజయంతో కొనసాగుతూ వచ్చారు. కేవలం ఆయన 2009, 2019లో మాత్రమే ఎమ్మెల్యేగా ఓడిపోయారు. 1983 నుంచి 2024 వరకు నర్సీపట్నం నియోజకవర్గం నుంచి గెలుస్తూ వస్తున్నారు. మధ్యలో 1989 సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా కూడా గెలిచారు. అయితే ఆయన వారసుడిగా చింతకాయల విజయ్ ఉన్నారు. స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు ఉండడంతో నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు విజయ్. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ఆయన నర్సీపట్నం నుంచి బరిలోకి దిగుతారని స్వయంగా అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.

### సుదీర్ఘకాలం సేవలు.

ఇప్పుడు టిడిపి హై కమాండ్ చింతకాయల విజయ్ ను రాజ్యసభ సభ్యుడిగా పరిశీలనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. చింతకాయల విజయ్ తెలుగుదేశం పార్టీ ఐటీ విభాగానికి సుదీర్ఘకాలం సేవలు అందించారు. పార్టీ సోషల్ మీడియా బాధ్యతలను కూడా చూశారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆయన అరెస్టుకు కూడా ప్రయత్నం జరిగింది. అయ్యన్నపాత్రుడు మాదిరిగా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు ఇష్టపడే వ్యక్తి. ఆపై లోకేష్ టీం లో కూడా సభ్యుడిగా ఉన్నారు. అందుకే ఆయనను రాజ్యసభకు పంపి బీసీలకు సముచిత స్థానం ఇస్తున్నట్లు ప్రజల్లోకి సంకేతాలు పంపాలని భావిస్తోంది టిడిపి నాయకత్వం. ఒకవేళ విజయ్ రాజ్యసభకు వెళితే అయ్యన్నపాత్రుడు కుటుంబం నుంచి ఒకరు ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయంగా తెలుస్తోంది.

# అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న హరీష్ రావు

## హరీష్ రావును కలిసిన తెలంగాణ మాజీ ప్రోటెం చైర్మన్ వి. భూపాల్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 26: అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన మాజీ మంత్రి, అసెంబ్లీ ఉపనేత హరీష్ రావును తెలంగాణ మాజీ ప్రోటెం చైర్మన్ వి. భూపాల్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి కూడా వారితో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు సమాచారం.



# ఉత్తమ నగదు పురస్కారాలు అందుకున్న కంపల్లి విద్యార్థులు

## అభినందనలు తెలిపిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యములో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాల కార్యక్రమంలో కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దాము శ్రీవల్లి,దాసరి యామిని , తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు నగదు పురస్కారాలు సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి చేతులమీదుగా సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి లు విద్యార్థులకు అందజేశారు.. ఈ సందర్భంగా పలువురు అభినందించారు..ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు అండగ వేదిరే పూలమ్మ ఫౌండేషన్ ఉంటుందన్నారు..






## ఎడిటోరియల్

**ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు.**

గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో

# చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి!

ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జ్గ÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై–రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

**తెలుగు భాష సంపన్నమైనది మాత్రమే కాదు, పరమాద్భుతమైన జీవన తత్వాలను తన సామెతలు, నానుడుల ద్వారా అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్టు చెప్పగల శక్తి కలిగింది. అటువంటి నానుడులలో కలువకు చంద్రుడు ఎంతో దూరం అనేది అత్యంత ప్రాచుర్యం పొందింది, ఎంతో లోతైన జీవితసత్యాన్ని సూచిస్తుంది. నిశ్శబ్దంగా సాగిపోయే రాత్రి వేళల్లో, నిశ్చలమైన జలాశయంపై కలువ పువ్వు వికసిస్తుంది. ఆకాశంలో నిగనిగలాడే చంద్రుని వెన్నెల తాకినప్పుడు, ఆ పువ్వు మరింత ప్రకాశవంతంగా, మనోహరంగా కనిపిస్తుంది. కానీ అదే చంద్రుడు నీటిలో ప్రతిఫలిస్తున్నా అతను కలువకు ఎప్పటికీ అందుబాటులో ఉండడు, ఉండలేదు.**

# అందని కలలు – ఆగిపోని అడుగులు

ఈ ఒక్క చిన్న వాక్యంలో తెలుగువారు ఆశ, నిరాశ, అందం మరియు అసాధ్యత అనే నాలుగు అద్భుతమైన జీవితసత్యాలను ఇమిడ్చి చెప్పారు. ఇది కేవలం ఒక సాదాసీదా నానుడి మాత్రమే కాదు ఇది మానవ మనస్తత్వానికి, సమాజ గమనానికి అద్దం పడుతుంది.కలువ జలాశయంలో నివసిస్తుంది. అది తన చిన్న ప్రపంచాన్ని నీటి అలలపై, బురదను చీల్చుకుంటూ నిర్మించుకుంటుంది. రాత్రి కాగానే ఆకాశంలో ఉదయించే చంద్రుని అందాన్ని చూస్తుంది, ఆ చల్లని వెలుగులో పరవశించి వికసిస్తుంది, ఆ అమాయకపు ప్రేమను గుండెల నిండా నింపుకుంటుంది. కానీ చంద్రుడు అనంతమైన ఆకాశంలో ఉన్నాడు. కలువ ఉన్న చోటికి అతను రాలేదు, కలువ ఉన్న చోటి నుండి ఆమె అతని దగ్గరకు వెళ్ళలేదు. ఇది ప్రకృతి అత్యంత కఠినంగా నిర్మించిన అనంతమైన దూరం. అయినా ఇక్కడ ఒక విచిత్రం ఉందిఆ దూరాన్ని చూసి కలువ వికసించడం ఆపదు, ఆ చంద్రుడు వెలగడం ఆపడు. ఇద్దరూ తమ తమ స్థానాల్లో ఉంటూనే, ఒకరికొకరు అంకితమై తమ సేవలు చేస్తూనే ఉంటారు.



మానవ జీవితంలో కూడా ఇటువంటి పరిస్థితులు, సంఘర్షణలు అనేకం ఉంటాయి. పల్లెటూరి పేద కుటుంబంలో పుట్టిన ఒక సామాన్య విద్యార్థి ఐఏఎస్ (×యూ) అధికారి అవుతానని కలలు కంటాడు. ఆ కఠినమైన పరీక్షల కోసం రాత్రిపగలు కష్టపడతాడు. అతని ప్రయాణంలో అనేక అడ్డంకులు వస్తాయి ధనాభావం, కనీస సౌకర్యాలు లేకపోవడం, ప్రోత్సహించే సమాజం కరువడం. ఇక్కడ ఆ ఉన్నతమైన పరీక్ష, ఆ హోదా ఆ అబ్బాయికి ఆకాశంలో ఉన్న చంద్రుడు . అతను బురద గుంటలో ఉన్న కలువ. అయితే, ఆ కలువలో ఒక అసాధారణమైన అంతర్గత శక్తి ఉందిఅది నీటిపైనే నిలబడి ఆకాశాన్ని చేరుకోవాలని నిరంతరం కలలు కంటుంది. ఆ బలమైన కలే అతనిని నిరాశలో మునిగిపోకుండా ముందుకు నడిపిస్తుంది.

తెలుగు సాహిత్యం ఈ భావాన్ని శతాబ్దాలుగా ప్రతిబింబిస్తూ, విశ్లేషిస్తూ వచ్చింది. మహాకవి శ్రీనాథుడు రాసిన శృంగార, చారిత్రక కావ్యాల్లో ఉన్న వేర్పాటు దు:ఖం, పోతన భాగవతంలో శ్రీకృష్ణుని కోసం గోపికలు పడిన విరహవేదన, తిక్కన మహాభారతంలో అర్జునుడు ఆదర్శాల కోసం సాగించిన ధర్మ పోరాటం ఇవన్నీ కలువకు చంద్రుడు ఎంతో దూరం అనే ఒక్క నానుడి లోని సారాన్ని వివిధ రూపాల్లో, విభిన్న సందర్భాల్లో చెప్పిన కవిత్వ రత్నాలే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆంధ్ర మహాభారతంలో కర్ణుని పాత్ర ఈ నానుడికి అత్యుత్తమ మరియు విషాదకరమైన ఉదాహరణ. కర్ణుడు మహా వీరుడు, దాత, గొప్ప గుణవంతుడు. అయినా జీవితాంతం సమాజంలో దక్కవలసిన గుర్తింపు, గౌరవం అనే చంద్రుని చేరుకోలేక, ఆ దూరపు ఆశతోనే ప్రాణాలు వదిలాడు.సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, కళాకారులు ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఈ నానుడి ఏదో ఒక దశలో వర్తిస్తూనే ఉంటుంది. ఉదాహరణకు మహాత్మా గాంధీ గారు పూర్ణ స్వరాజ్యం కోసం, సమాజంలో సంపూర్ణ సమానత్వం కోసం పోరాడారు. మానవ నైజాల మధ్య పూర్ణ సత్యాహింసా మార్గంలో ఆ లక్ష్యాన్ని సాధించడం ఎంతో కఠినమైనది, అసాధ్యమైనదిగా తోచింది. అయినా ఆయన ఆ మార్గంలోనే స్థిరంగా నడిచారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కానీ దేశ విభజన కారణంగా ఆయన ఆశించిన అఖండ భారత స్వప్నం నెరవేరలేదు. ఆ పరమ శాంతి అనే చంద్రుడిని అందుకోలేక ఆయన నిరాశపడినా, ఆ నిరాశలో ఆయన సాగించిన జీవన ప్రయాణం నేటికీ మానవజాతికి ఒక మహాపాఠాన్ని నేర్పుతూనే ఉంది.తెలుగు రాష్ట్రాల్లో నేటి తరం యువత కూడా ఈ మానసిక సంఘర్షణను ప్రతిరోజూ అనుభవిస్తూనే ఉంది. హైదరాబాద్, బెంగళూరు వంటి మహానగరాలలో చిన్న చిన్న అద్దె ఇళ్ళలో నివసిస్తూ, పెద్ద సాఫ్ట్‌వేర్ లేదా మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాల కోసం రాత్రింబవళ్లు ప్రయత్నిస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఆ ఆశల ఉద్యోగం ఒక దూరపు చంద్రుడు. విద్యార్థులకు అపారమైన జ్ఞానం, పరిశోధకులకు కొత్త ఆవిష్కరణలు, ఆకాశం వైపు చూసే రైతులకు సమయానికి కురిసే మంచి వర్షం ప్రతిదీ ఒక దూరపు చంద్రుడే. అయినా ఏ ఒక్కరూ ప్రయత్నం ఆపడం లేదు, ప్రతి కలువా తనదైన శైలిలో వికసిస్తూనే ఉంది.

ఇక్కడ ఒక ముఖ్యమైన, సూక్ష్మమైన అంశాన్ని మనం గమనించాలి. చంద్రుడు భౌతికంగా ఎంత దూరంగా ఉన్నా, అతని వెలుతురు మాత్రం కలువకు తప్పక చేరుతుంది. ఆ చల్లని ప్రేమ, ఆ నిరంతర స్ఫూర్తి, ఆ జీవన ఆశ ఇవి కలువకు లభిస్తాయి. ఒక నిరుపమాన గురువు తన శిష్యుడికి వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోవచ్చు, కానీ ఆ గురువు చెప్పిన అమూల్యమైన మాటలు, అందించిన విద్య శిష్యుని జీవితాన్ని ఉన్నతంగా వెలిగిస్తాయి. అందుకే తెలుగు సంస్కృతిలో దూరం అనే పదానికి కేవలం నిరాశ అనే అర్థం మాత్రమే కాదు నిరంతరం శ్రమించేలా చేసే ఆశ అనే గొప్ప అర్థం కూడా దాగి ఉంది.ఈ నానుడి స్త్రీల జీవితాలను పరిశీలిస్తే మరింత లోతైన, హృదయవిదారకమైన అర్థాన్ని సంతరించుకుంటుంది. గత తెలుగు సమాజంలో ఎందరో మహిళలు తమలో ఉన్న అద్భుతమైన ప్రతిభను, ఉన్నతమైన కలలను కఠినమైన సామాజిక నిబంధనల వల్ల, కుటుంబ బాధ్యతల వల్ల మధ్యలోనే వదిలిపెట్టవలసి వచ్చింది. ఆ నాడు వారికి తమ ఆశలు సంగీతం, చిత్రలేఖనం, ఉన్నత చదువులు లేదా శాస్త్రీయ పరిశోధనలు అందని చంద్రులు గానే మిగిలిపోయాయి. కానీ నేడు కాలం మారింది. నేటి ఆధునిక తెలుగు మహిళలు ఆ నిబంధనలను దాటుకుంటూ, ఆ ఆకాశ చంద్రుని వైపు నిర్భయంగా, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తున్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ సాగుతున్న ఆ మార్పే నేటి సమాజపు నిజమైన విజయం.కాలక్రమేణా, మారుతున్న ఆధునిక తెలుగు సమాజం ఈ పాత నానుడికి సరికొత్త వ్యాఖ్యానం ఇస్తోంది. చంద్రుడు దూరంగా ఉన్నాడు నిజమే, కానీ సరైన సంకల్పం ఉంటే మనం అక్కడికి వెళ్ళగలం అని భారతదేశం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ వంటి అంతరిక్ష ప్రాజెక్టులు అంతర్జాతీయ వేదికపై నిరూపించారు. మానవుడు చంద్రుని మీద అడుగు పెట్టి, విజయకేతనం ఎగురవేశాడు. ప్రకృతి పరంగా కలువ నేరుగా ఆకాశంలోని చంద్రుని చేరుకోలేకపోయినా, మానవ మేధస్సు, బుద్ధి కుశలత ఆ అసాధ్యాన్ని సాధ్యం చేసి చూపించాయి. ఇది ఈ నానుడికి ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఇచ్చిన బలమైన సమాధానం.అయినప్పటికీ, ఈ నానుడిలో దాగిన కవిత్వం, భావుకత ఎప్పటికీ నశించిపోవు. ఎందుకంటే లౌకిక జీవితంలో కొన్ని చంద్రులు ఎప్పటికీ అందరాయంగానే ఉండిపోతాయి. ఉదాహరణకు కాలధర్మం చెందిన ప్రియమైన వారిని మళ్ళీ ఒక్కసారైనా చూడాలని కోరుకోవడం.గతంలో తెలియక చేసిన పెద్ద తప్పులను మళ్ళీ వెనక్కి వెళ్ళి సరిదిద్దుకోవాలని అనుకోవడం.అకాలంగా మరణించిన కన్నతల్లిదండ్రులతో కూర్చుని కాసేపు మాట్లాడాలని కలలు కనడం.ఇవి ప్రకృతి నియమాల ప్రకారం నిజంగా అసాధ్యమైన కోరికలు. అయినా ఈ అసాధ్యమైన కోరికలు, భావోద్వేగాలు మనిషిని రోబోలా మారకుండా, ఒక సార్థకమైన మానవుడిగా నిలుపుతాయి.తెలుగు సంస్కృతి ఈ నానుడి ద్వారా ఒక గొప్ప మానసిక సమతుల్యతను, సంస్కారాన్ని కూడా నేర్పుతుంది అందనిదానికి లబోదిబోమని బాధపడకు, ప్రస్తుతం నీకు అందుబాటులో ఉన్నదానిని విలువైనదిగా భావించి మెచ్చుకో. కలువ నిజమైన చంద్రుని భౌతికంగా చేరలేకపోవచ్చు, కానీ తన చెంతనే నీటిలో ప్రతిఫలించే అందమైన చంద్రబింబాన్ని రోజూ రాత్రి చూసి ఆనందిస్తుంది. ఆ అనుభవం, ఆ క్షణికానందం అది మాత్రమే ఆ సమయంలో నిజమైనది. ఆ వెన్నెల కురిపించే అమృతం, ఆ వెలుగు అవి ఎలాగైనా ఆమెకు చేరుతూనే ఉన్నాయి. పూర్తిగా కాకపోయినా, సగంగా అయినా ఆ ప్రేమ కలువకు లభిస్తుంది.నేటి డిజిటల్, సాంకేతిక యుగంలో సోషల్ మీడియా వేదికలపై సరికొత్త చంద్రులు పుట్టుకొచ్చాయి. లక్షలాది మంది ఫాలోవర్లు, వైరల్ పోస్ట్‌లు, రాత్రికి రాత్రే వచ్చే తాత్కాలిక కీర్తి ప్రతిష్టలు ఈ తరం యువతను ఆకర్షిస్తున్నాయి. వాటి వెనుక పిచ్చిగా పరిగెడుతూ, అవి దక్కనప్పుడు తీవ్ర నిరాశకు లోనవుతున్న యువతకు ఈ నానుడి చెప్పే పరమార్థం ఒక్కటే నీ అంతర్గత వెలుతురు నీది. మరొకరి అద్దె కాంతి కోసం నీ సొంత గుర్తింపును, ప్రశాంతతను కోల్పోకు. కలువ చంద్రుని కాంతి సహాయంతో వికసించినా, ఆ వికసించిన రూపం, ఆ సువాసన కేవలం ఆమె సొంతం. దానిని ఎవరూ దొంగిలించలేరు.చివరగా, కలువకు చంద్రుడు ఎంతో దూరం అనే నానుడి కేవలం నిరాశను, విషాదాన్ని మాత్రమే బోధించడం లేదు. ఇది మనకు ఒక ఉన్నతమైన తాత్విక దృష్టిని అందిస్తోంది. జీవితంలో అనుకున్న అన్ని లక్ష్యాలు నెరవేరకపోవచ్చు, అనుకున్న అన్ని ప్రేమలు పండకపోవచ్చు, కన్న కలలన్నీ నిజమవ్వవు. అయినా ఆ గమ్యం వైపు సాగే నిరంతర ప్రయత్నం ఆ అంతర్గత వికాసం ఆ పాజిటివ్ ఆశాభావం అవే మనిషిని నిజమైన మానవుడిగా తీర్చిదిద్దుతాయి. కలువ ఆకాశంలోని చంద్రుని చేరకపోయినా, ఆ ఆరాధనలో, ఆ నిరంతర ప్రయత్నంలో అది ఒక అద్భుతమైన పువ్వుగా లోకానికి వికసించి కనిపిస్తుంది. ఆ వికాసమే జీవన విజయం, ఆ అందమే అసలైన జీవితం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# ఎండల తీవ్రత మరింత పెరుగుదల

## రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఎండల తీవ్రత మరింతగా కొనసాగనుంది. వరుసగా రోహిణి రెండోరోజు కూడా ఎండలు మండుతున్నాయి. నిజానికి రుతుపవనాలు ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది.రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ



పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 27-5-2026


# రైతు గోడు వినాలి–వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

- వడ్లు కొనడంలో జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పూర్తిగా విఫలం
- నేను రైతు బిడ్డ"అని చెప్పుకున్న ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఎక్కడ..?
- సొల్లు ముచ్చట్లు మాని --- పొల్లు పొల్లుగా ధాన్యం కొనాలి!
- గొప్పగా చెప్పుకుంటున్నా ప్రజాపాలనంటే ఇదేనా..?



**ఆత్మకూరు(ఎం),మే26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పది గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనడం లేదని రైతులకు మద్దతుగా బీజేపీ మోత్కూరు మండల పార్టీ మండలంలోని పాలడుగు గ్రామంలో అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో ధాన్యం కుప్పల తెప్పలుగా పోసి ఉండగా, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని వేచి చూస్తున్నారని తెలిపారు. కాంటా వేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రావడం లేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒక బస్తాకు సగటున 3.2 కేజీల కటింగ్ పేరుతో రైతులను దోచుకుంటున్నారని, క్వింటాల్‌కు 7.5 కేజీల వరకు నష్టం జరుగుతోందని ఆరోపించారు. ధాన్యం కల్లాల్లో పోసి మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని మండిపడ్డారు. లారీ లోడుకు ఒక్కో బస్తాపై 2 రూ,, ల నుంచి 8రూ,, ల వరకు వసూలు చేస్తున్నారని, హామాలీ చార్జీ పేరుతో అదనంగా రైతులపై భారం మోపుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన బార్దన్ సంచులు కూడా అందుబాటులో లేవని"మీరు కొనుక్కొని వస్తేనే కాంటా వేస్తాం" అని అధికారులు చెబుతున్నారని విమర్శించారు.

**రైతులు అన్నీ చేసుకుంటే**

**మరి ప్రభుత్వం ఏం చేస్తుంది..?**

అన్నదాతల బతుకులతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రీల్స్ వీడియోలపై ఉన్న ఆసక్తి --- రైతుల సమస్యలపై లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్డీయే ప్రభుత్వంపై అబద్ధపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇక సాగవని, రైతన్నలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు పనక బండ ఉపసర్పంచి రాధారపు మల్లేశం, గుంటి సతీష్, నాయకులు సింగిరెడ్డి పురుషోత్తం రెడ్డి, నాయనీ ఉపేందర్, ముక్కామల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రాజెక్టులపై పదేళ్ల బీఆర్ఎస్ వంచన, రెండేళ్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి పాలమూరు జిల్లాను కరువు రహిత జిల్లాగా మారుస్తామంటూ కాలయాపన చేస్తూ, ప్రాజెక్టుల పేరుతో రాజకీయ లబ్ధి పొందుతున్న గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నెల 30, 31 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టబోయే పాలమూరు ప్రాజెక్టుల సందర్శన కేవలం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్ప, జిల్లాపై ఉన్న ప్రేమతో కాదని స్పష్టమవుతోంది. ?గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైనింగ్ పేరుతో తొక్కిపెట్టింది మహా వంచన చేసింది. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలను పెంచారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులను పూర్తి చేయలేదు. ఆర్డీఎస్ వంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచారు. ?కమీషన్ల కక్కుర్తి పడి కరవు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసారు. పాలమూరు గుండె నిండా నీళ్లు నింపుతామని చెప్పి, పదేళ్ల పాటు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వలసల జిల్లాగానే మిగిల్చింది గత ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గానీ, కేంద్రం నుండి పర్యావరణ, అటవీ అనుమతులు గానీ సాధించడంలో పూర్తిగా విఫలమైంది. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించలేదు. భూసేకరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం ఊసే లేదు. ప్రాజెక్టుల సమగ్ర నివేదికల రూపకల్పనలో, సాంకేతిక లోపాలను సవరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శ్రీహరి ఇప్పటివరకు కేవలం కాగితాల మీద, ఏసీ రూముల్లో సమీక్షలు నిర్వహించారే తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ?అధికారంలోకి వస్తే శరవేగంగా పనులు పూర్తి చేస్తామని నిరుద్యోగులను, రైతులను నమ్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలను ముందు పంపి హడావుడి చేయడం హాస్యాస్పదం. ఇప్పటికైనా ఈ రాజకీయ డ్రామాలను పక్కనబెట్టి... తక్షణమే పాలమూరు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి, భూసేకరణ పూర్తి చేయాలి, మరియు పెండింగ్ అనుమతులను సాధించాలి. లేనిపక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు, రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# తుర్క కాశ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చౌటుప్పల్,మే 26,క్రైమ్ మిర్రర్:** తుర్క కాశా కార్మికులను ప్రభుత్వ ఆదుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తుర్క కాశ కార్మికుల సమస్యల గురించి గత శాసనమండలి సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందుకు కృతజ్ఞతగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని పి.బి గార్డెన్ లో తెలంగాణ తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ అధ్యక్షతన సమావేశంను నిర్వహించారు .ఈ సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం నుంచి మంజూరైన రాళ్లు కట్ చేసే కట్టర్లను వంద మందికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సియాసత్ హబ్ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలీ ఖాన్ తో కలిసి వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యంను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తుర్క కాశ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాక నిర్మాణం

**నిర్మాణం చేసుకున్న లబ్ధిదారునికి చెక్కు అందజేసిన సర్పంచ్ సోమిరెడ్డి**

**ఆత్మకూర్(ఎం),మే 26/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల పాక నిర్మాణం చేసుకున్న జిల్లాల నర్సిరెడ్డికి 69,971 వేల రూపాయల చెక్కును అందజేసిన గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికీ ప్రభుత్వ సంక్షేమ పథకలు వస్తాయి ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, వార్డు మెంబర్లు మెట్టు జితేందర్ రెడ్డి, కావటీ మల్లేష్, దుర్గం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# కాటేదాన్, శివరాం పల్లి వాసవి క్లబ్ సేవా కార్యక్రమం -- ఉచిత మజ్జిగ పంపిణీతో ప్రజలకు ఉపశమనం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని ఉపశమనం కలిగించే లక్ష్యంతో శివరాంపల్లి వాసవి క్లబ్ కాటేదాన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కటేదాన్ మెయిన్ రోడ్డులోని శ్రీ హనుమాన్ రైస్ షాప్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కంది నర్సింహా గుప్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జిగ స్వీకరించారు. ఈ కార్యక్రమానికి 102ఎ క్లబ్ నెం.1095 జోన్ చైర్మన్ బాదం సురేష్ కుమార్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. సమాజ సేవలో వాసవి క్లబ్ సభ్యులు ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అదే సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కంది నర్సింహా గుప్త దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సభ్యులు వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు. .ఈ కార్యక్రమం లో అర్థం లక్మయ గుప్తా, క్లబ్ సెక్రెటరీ అన్నం జగదీశ్వర్ గుప్త, కోశాధికారి కొండూరి నర్సింహులు గుప్త, క్లబ్ ఆర్గనైజర్ పెంటపాటి శ్రీనివాస రావు గుప్త, క్లబ్ మాజీ అధ్యక్షులు పారెపల్లి నర్సింహులు గుప్త,, గుడిపల్లి రవి కుమార్ గుప్త, గౌరీశెట్టి చెంద్రమౌళి గుప్త, మురికి కాశినాథ్ గుప్త, చిత్తనూరి శేఖర్ గుప్త, మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**విత్తనాల ఎరువుల డీలర్లతో సమావేశం**

**అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకారెడ్డి**




**యాదాద్రి జిల్లా ,మే 26, క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో అన్ని విత్తన, ఎరువుల డీలర్లతో అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకట్ రెడ్డి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడ కూడా కల్తీ విత్తనాలు అమ్మకుండా చూడాలని, అలాగే సన్న రకాలైన వరి విత్తనాలని ప్రోత్సహించాలని డీలర్లకి ఆదేశించడం జరిగింది. అలాగే జిల్లాలో ఎక్కడ కూడా కల్తీ విత్తనాలు అమ్మిన వాటిని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. పత్తిలో హెచ్టి కాటన్ ప్రభుత్వ నిషేధించిందని తెలియపరిచారు. దీనిని ఎక్కడ కూడా జిల్లాలో విక్రయించరాదని ఆదేశించడం జరిగింది. అలాగే యూరియాకి సంబంధించి అందరూ కూడా యూరియాను యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిపార్ట్మెంట్ ని కోరడం జరిగింది. నానో యూరియాని ప్రోత్సహించాల్సిందిగా అందరి డీలర్లని ఆదేశించారు. క్యాన్సర్ కారకమైన యూరియాని తగ్గించాలని డీలర్ల అందరికీ తెలియజేశారు. అదేవిధంగా రైతులని అవగాహనపరిచి యూరియా వాడకాన్ని తగ్గించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సహాయవ్యాప్ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు,విత్తన, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ఈ నెల 31న రామకృష్ణ హై స్కూల్ సర్కిల్ వద్ద భవ్య హిందూ సమ్మేళనం

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం -- మనమంతా ఒకటి అవుదాం

## సనాతన ధర్మ రక్షణకు సమాజం ఐక్యంగా ముందుకు రావాలి

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): అత్తాపూర్ సర్కిల్, మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని రామకృష్ణ హై స్కూల్ సర్కిల్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యానికి వేదికగా మారనుంది. ఈ నెల 31వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "సనాతన ధర్మాన్ని కాపాడు కుందాం -- మనమంతా ఒకటి అవుదాం" అనే మహత్తర నినాదంతో భవ్య హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత లక్ష్యంగా ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేటి తరానికి మన గొప్ప సంస్కృతి, ఆచారాలు, దేశభక్తి, సేవా భావాన్ని పరిచయం చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఆధ్యాత్మికతతో కూడిన సమాజ నిర్మాణం ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని నిర్వాహకులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మన ధర్మం మన అస్తిత్వం... మన సంస్కృతి మన గర్వకారణం... హిందూ సమాజ ఐక్యతే భారతదేశ బలం అని పేర్కొన్నారు. సనాతన ధర్మం ప్రపంచానికి శాంతి, సహనం, మానవతా విలువలను అందించిన మహోన్నత జీవన విధానమని తెలిపారు. ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి మహిళ ధార్మిక చైతన్యంతో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు కేవలం ఒక సంస్థ వేడుకలు మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక పరిరక్షణ, జాతీయ చైతన్యం పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఈ భవ్య హిందూ సమ్మేళనంలో పద్మశాలి పురం, టీఎన్‌జీఓస్ కాలనీ, మధుభన్ కాలనీ, ఆదర్శ కాలనీ, భావన ఋషి కాలనీ ప్రాంతాల ప్రజలు, యువత, మహిళలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు




కోరారు. ఒక్కటైన సమాజమే శక్తివంతమైన దేశానికి పునాది... సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# నేడు మేడిప్లస్ మెడికల్ హాల్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కుంభం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం మెడిప్లస్ మెడికల్ హాల్ ను నేడు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని మెడికల్ హాల్ యజమాని బత్తిని పద్మ సత్యనారాయణ తెలియజేశారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అతి తక్కువ ధరలకే మందులను సరఫరా చేయడానికి మెడికల్ హాల్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. మండల ప్రజలు మెడికల్ హాల్ ను సద్వినియోగపరుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.


# నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ సమస్యల పైన, బుధవారం నియోజకవర్గంలో ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు పర్యటన ఉన్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపైన వారు చర్చించారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, తూము వేణు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కొప్పుశెట్టి దినేష్, గంధము రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని కలసిన తెలంగాణ విద్యార్థి సంఘాల చైర్మన్ ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలపైన, ఉన్నత విద్యపై తెలంగాణ టీపీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలు, ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఆర్థిక దోపిడీ అరికట్టాలని, డొనేషన్స్ పేరిట కోట్ల డబ్బులు కొల్లకొడుతున్నారని, అదేవిదంగా పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలనీ కోరారు. ఒకవేళ ఉన్నతవిద్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోతే, రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్య దూరం ఆయె అవకాశం ఉందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి వీటిమీద చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి సంఘాలు, జెఎస్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఇట్టి అంశాలపైన సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాని మహేష్ కుమార్ గౌడ్ అన్నారని అన్నారు. అనంతరం ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీపీసీసీ ప్రోటోకాల్ సభ్యులు కెవి ప్రసాద్, దళిత సంఘాల నాయకులు మలాకి, ఓబీసీఫ్ అధ్యక్షులు సందీప్, క్రిస్టియన్ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు మ్యాతువ్, డిఎస్ఎఫ్ ప్రెసిడెంట్ వివేక్ పటేల్, ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్, జెఎస్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు అలెక్స్, దినకర్, జానీ, రాహుల్, అభిషేక్ వర్మ, సుదీర్, ప్రేమ్ సాగర్, యస్వంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గణం వారి వంశం పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ రాష్ట్ర గీత కార్మిక సంఘ చైర్మన్, జర్నలిస్ట్ ఫోరం మాజీ అధ్యక్షులు పల్లె రవి గౌడ్







**సంస్థాన్ నారాయణపురం, మే 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తను రచించిన గనం వారి చరిత్ర పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర గీత కార్మిక సంఘ చైర్మన్, జర్నలిస్ట్ ఫోరం మాజీ అధ్యక్షులు పల్లె రవి గౌడ్ విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం గ్రామంలోని కురుమ గూడెం ఘనం వారి చరిత్రను గణం నరసింహ రూపొందించడం చాలా సంతోషం వారి యొక్క చరిత్రను రానున్న తరానికి తెలియజేయాలని సంకల్పంతో ఈ యొక్క పుస్తకాన్ని రచించడం గొప్ప విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు కడారి మల్లేష్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కడారి వెంకటేష్, కోశాధికారి రావుల ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి కోడూరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి కిరణ్ గౌడ్, నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, బిజెపి మండల నాయకులు కోడూరి బిరయ్య, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు చేర్క సత్తమ్మ, సిపిఎం మండల నాయకులు దోనూరి బుచ్చిరెడ్డి, రాచకొండ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొమ్ము మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు శ్రీరాముల నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నీళ్ల సత్తయ్య, కుల సంఘ నాయకులు గణం సత్తయ్య చెరుకుపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్యమంత్రి మీద మాట్లాడిన అసభ్య పదజాలాన్ని తీవ్రంగా ఖండించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

## కూకట్ పల్లి నియోజకవర్గంలో మీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులమీద శ్వేతా పత్రం విడుదల చేయాలి

## పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లో సోమవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యమంత్రి మీద మాట్లాడిన పరుష పదజాలాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కృష్ణారావు హద్దులు దాటి మాట్లాడుతున్నాడు, ఇకనైనా పిచ్చి కూతలు కూయడం ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని, మీ తాటాక చప్పుళ్ళతో భయపడే రోజులు పోయాయి కాకి కూతలు మానుకోండి.. ప్రజలకు సేవ ఎలా చేయాలో నేర్చుకోండి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధాలు ఆడుతున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. నోటిదురుసు ఉంది మరి మైక్ ఉంది కదా ఏది పెడుతే అది మాట్లాడడం సరికాదు అని అన్నారు. మీ హయాంలో జరిగిన 90% అభివృద్ధి పనుల మీద శ్వేతా పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ అందులో భాగంగా హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు. ఇది ఎన్నికల అభివృద్ధి కాదు నిరంతరం కొనసాగే ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ అని అన్నారు.

# 12 గంటల్లోనే హత్య కేసు ఛేదన

## ఐదుగురు నిందితుల అరెస్ట్

## నాలుగు సెల్ ఫోన్లు, ఒక స్కూటర్, గొడ్డలి స్వాధీనం

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ




**క్రైమ్ మిర్రర్, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా రూరల్ పరిధిలోని సోలిపేట గ్రామంలో జరిగిన మేకల జయరాములు హత్య కేసును పోలీసులు కేవలం 12 గంటల్లోనే ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు జయరాములకు వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల భూమిని గతంలో తన తమ్ముడు కృష్ణయ్యకు కౌలుకు ఇచ్చాడని, అనంతరం తిరిగి తానే సాగు చేసుకోవడం ప్రారంభించడంతో కుటుంబ సభ్యుల మధ్య భూమి, గెట్టు, ఇంటి హద్దుల విషయంలో వివాదాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మేకల కిరణ్, అతని భార్య మౌనిక, కిరణ్ తల్లిదండ్రులు కృష్ణయ్య, లక్ష్మమ్మ, మరో వ్యక్తి రామచంద్రు కలిసి ముందుగానే హత్యకు పథకం రచించినట్లు వెల్లడించారు. సోమవారం సాయంత్రం జయరాములు పొలం వద్దకు వచ్చిన సమయంలో గ్రామ ఆర్చ్ సమీపంలో అడ్డగించి గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు. హత్య అనంతరం నిందితులు గ్రామం విడిచి పారిపోయారని, కేసు నమోదు చేసిన వెంటనే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి సూర్యాపేట హైటెక్ బస్ స్టాండ్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారని పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులకు గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదన్నారు. భూమి, ఆస్తి తగాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, ఓర్పు కోల్పోయి హత్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. భూమి వివాదాల కేసుల్లో జీవిత ఖైదు శిక్షలు కూడా పడుతున్నాయని గుర్తుచేశారు. కేసును వేగంగా ఛేదించిన డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ప్రజలకు మేలు జరుగుతుందంటే పార్టీలకతీతంగా ముందుంటా

## ఖైతలాపూర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖైతలాపూర్ లోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో అమృతనగర్ తండకు చేందిన 62 మందికి బుధవారం ఇళ్లు పంపిణీ కి సంబంధించి మౌలిక సదుపాయాలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో బాలానగర్ చిత్తారమ్మ బస్తీలో, ఖైతలపూర్ లో మొట్ట మొదటగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించుకున్నాం అని, అయితే అమృతనగర్ తండా వాసులు కు గతంలో లాటరీ ద్వారా 67 మందికి ఇళ్లు వచ్చాయని, మిగతా 62 మంది నిరుపేదలకు ఇక్కడే కేటాయించామని తెలిపారు. అలాగే స్థానికంగా ఉన్న ప్రజలకు 10% కేటాయించాలని విలేకరులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కి విజ్ఞప్తి చేశారు. ఫతేనగర్ లోని ఏ ప్రాంతంలో అయితే అమృత నగర్ తండావాసులు ఖాళీ చేశారో ఆ ప్రాంతంలో తిరిగి వారికే ఉపయోగపడే విధంగా ఆ భూమి వద్ద వారికి ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని ఒకవేళ ఆ విధంగా చేయని పక్షంలో సిఎస్ఆర్ ఫండ్ ద్వారా నేనే నిర్మిస్తానని అన్నారు. నిరుపేదల విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలని, తాను ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని, ప్రజలకు మేలు జరుగుతుందంటే పార్టీలకతీతంగా తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, పండాలసతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్వో స్వామి, ఇంజనీరింగ్, హౌసింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పెట్రోల్ ధరల పెంపుపై బీఆర్ఎస్ ధర్నామాదాపూర్‌లో నాయకుల అరెస్ట్

శేరిలింగంపల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్): ప్రజలపై పెట్రోల్ భారాన్ని మోపుతున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ మాదాపూర్ హైటెక్ సిటీ సర్కిల్‌లో బీఆర్ఎస్ మాజీ స్టేట్ యూత్ ప్రధాన కార్యదర్శి రాయల కార్తీక్ (ఆర్కే) ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన చేపడుతున్న రాయల కార్తీక్‌తో పాటు పలువురు నాయకులను, కార్యకర్తలను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల తరఫున గళం విప్పుతుందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్, మమత, రామకృష్ణ గౌడ్, శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

### ప్రజలపై ప్రేమ ఉంటే పెట్రోల్ డీజిల్ పై

# వ్యాట్ తగ్గించండి

### రైతుల బాధలు సూచిస్తే విధులనుండి తొలగిస్తారా?

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పెగడపెల్లిమండలం:-బిజెపి పాలిత రాష్ట్రాలలో పెట్రోల్ డీజిల్ రేట్లు 100 రూపాయలలోపే ఉన్నాయని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ పచ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం సంక్షోభం కారణంగా చమురు ఉత్పత్తి చేసే దేశాలతో పాటు ఇతర దేశాలు కూడా 30% నుండి 40% వరకు చమురు ధరలు పెంచాయని కానీ భారతదేశంలో కేవలం 7.5% మాత్రమే పెరిగాయని కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారత ప్రజలపై భారం పడకుండా ఎక్సైజ్ పన్ను లక్ష కోట్ల రూపాయలు వరకు తగ్గించారని దానివల్ల జరిగే నష్టాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ పై విధిస్తున్న విలువ ఆధారిత పన్నును 39 రూపాయల నుండి పది రూపాయలు తగ్గించి తెలంగాణ ప్రజలపై ప్రేమను చాటుకోవాలని అన్నారు. ధర్నా సందర్భంగా అటుగా వెళుతున్న అద్దె బస్సు ఆర్టీసీ డ్రైవర్ అశోక్ రోహిణి కార్తె ప్రవేశించిందని రైతులు పండించిన పంటలు వడ్లు,మక్కలు కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పడిఉన్నాయని వర్షాలు పడితే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ధర్నాలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లకు సూచిస్తే జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులతో జగిత్యాల డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేయించి విధుల నుండి బహిష్కరించేలా చర్యలు తీసుకోవడం హేయమైన చర్య అని ప్రజాపాలన అంటే ప్రజలను హింసించడమేనా అని ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల డ్రైవర్ అశోక్ కు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు..

# డివైడర్లపై బీఆర్ఎస్ ఆగ్రహం

### మిర్యాలగూడలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పెండింగ్ పింఛన్లపై డిమాండ్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 26 :** పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ప్రధానంగా పట్టణంలోని రహదారులపై నిర్మిస్తున్న డివైడర్లు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయని నాయకులు ఆరోపించారు. వెంటనే వాటి నిర్మాణాన్ని పునఃపరిశీలించి అవసరం లేని డివైడర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు హయాంలో రూ.124 కోట్లతో నేషనల్ హైవే రహదారిని పట్టణం గుండా తీసుకువచ్చేందుకు కేంద్ర అధికారులను ఒప్పించి, నిర్వాసితులకు రూ.54 కోట్ల పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం టీయూఎఫ్‌డీసీ కింద రూ.3 కోట్లతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న డివైడర్ల నిర్మాణం ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా జరుగుతోందని విమర్శించారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నిర్మించిన 565 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు డ్రా పద్ధతిలో అర్హులను ఎంపిక



చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం కేవలం 332 ఇళ్లకే పరిమితమై జాబితా విడుదల చేయడం అన్యాయమని ఆరోపించారు. మిగిలిన ఇళ్లను అధికార పార్టీ వారికి కేటాయించే ప్రయత్నం జరుగుతోందని విమర్శిస్తూ, నిజమైన అర్హులైన పేదలకు అన్ని ఇళ్లను పారదర్శకంగా కేటాయించాలని కోరారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీత కార్మికులు తదితర అర్హుల పెండింగ్ పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదుపరి మున్సిపల్ డీఈఈ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. మగ్దూం పాషా, మునిసిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.మాజీద్, కౌన్సిలర్లు గడ్డం దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, లవూరి అరుణ సుధాకర్, సందేషి రజిని అంజన్ రాజు, మర్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీను, జన్నపాల సునీత కిరణ్, యర్రమల్ల దినేష్, పి.లక్ష్మికోటేశ్వర రావు, టీ.సీతాకోటేశ్వర రావు, గంగుల బిక్షం యాదవ్, ఎండి.షోయబ్, బిఆర్ఎస్ వార్డు ఇంచార్జ్ లు భూక్య రాంబాబు, తిరుపతిరావు, వల్లంపట్ల వినోద్ కుమార్, పందిరి వేణు, గంట శ్రవణరెడ్డి, రేడబోతు సంతోష్ రెడ్డి, నారబోయిన నాగరాజు, షేక్ మస్తాన్, దైద వెంకటేష్, దైద సత్యం, ఆయిల్ శ్రీను, కోలా రామస్వామి, చిట్టిపోలు వెంకటేశ్వరరావు, పునాటి లక్ష్మి నారాయణ, సుంకోజు మురళి చారి,ఎస్. ఈశ్వరచారి, పామోజు రామాచారి, అలీం, పులి శ్రీనివాస్ గౌడ్, ఎండి.అలీమోద్దిన్, లాలు నాయక్, రమేష్ చారి, శ్రీను, డీపీఎన్, అఖిల్ నాయక్, నాగార్జున, సైదులు, షేక్ ఫయాజ్, రామావతారంలున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని అవమానించడం దారుణం: బీసీ సమాజ్




**మంచిర్యాల,మే 26 (క్రైమ్ మిర్రర్) :** మంత్రి వాకిటి శ్రీహరిపై సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రదర్శించిన అహంకారపూరిత వైఖరిని బీసీ సమాజ్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం మంచిర్యాలలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణి ఇంకా కొనసాగుతోందని, బీసీ మంత్రులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాభై శాతానికి పైగా జనాభా ఉన్న బీసీ వర్గాలకు నేటికీ రాజకీయంగా సరైన గౌరవం దక్కకపోవడం దారుణమన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని, బీసీ మంత్రిని అవమానించిన మంత్రి పొంగులేటిపై పీసీసీ అధ్యక్షుడు వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలను అంతర్గతంగా అణగదొక్కే రాజకీయాలను ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలను ఏకం చేసి ఆత్మగౌరవ ఉద్యమాన్ని చేపడతామని, అవసరమైతే అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బాలానగర్, మే 26 (క్రైమ్ మిర్రర్) :** గుర్తు తెలియని ఓ వ్యక్తి గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల బాలానగర్ పీఎస్ సమీపంలోని గౌతమ్ నగర్ ప్రధాన రహదారిపై గుర్తు తెలియని ఓ వ్యక్తి (50) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతున్న అతను సోమవారం రాత్రి మృతి చెందగా మృతదేహాన్ని మార్చురీలో భద్ర పర్చినట్లు తెలిపారు. మృతుడి బంధువులు, తెలిసినా వారు ఎవరైనా ఉంటే 87126 63384 లేదా 8712663209 నెంబర్‌ను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు సూచించారు.

## బాలసముద్రం చెరువు నుంచి అక్రమంగా నీటి విడుదల



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో సమీపంలో ఉన్న బాలసముద్రం చెరువులో నీటిని అక్రమంగా విడుదల చేస్తున్నారు. బాలసముద్రం చెరువు ఆయకట్టు కింద రుతుపవనాలు వచ్చిన రాకున్నా వర్షాలు వచ్చినా రాకున్నా మరో పంటకు సరిపడా నీరు అందుబాటులో ఉంది. చేపలు పట్టేందుకు కొందరు అర్ధరాత్రి వేళ నీటిని బయటకు వెళ్ళదీస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బాల్య వివాహాలతో బాలికల భవిష్యత్తు అంధకారం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** బాల్య వివాహాల వల్ల బాలికల శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతింటుందని అంగన్వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామపంచాయతీ పరిధిలో '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. చట్టప్రకారం అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని స్పష్టం చేశారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. బాల్య వివాహాల నిరోధానికి, పిల్లల రక్షణకు 1098, మహిళల రక్షణకు 181 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు శ్యామలత, శాంత, ఆశా కార్యకర్తలు, కిషోర్ బాలికలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మోత్కూర్ లో బీసీ ఉద్యోగుల బహిరంగ సభ

### క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలి

### రాజ్యసభ ఎం పి టైగర్ ఆర్ కృష్ణన్న



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలని మోత్కూర్ లో బీసీ ఉద్యోగుల సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్ టి ఎస్ సి బి సిలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని బలమైన సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బి.సి ల పై వివక్ష, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సీ/ ఎస్టీ/ వికలాంగులు ఎన్ సి సి మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు. రిజర్వేషన్ల లక్ష్యం అర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి.లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారంలో ఈ వర్గాల సామాజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం పర్థం లేని క్రిమిలేయర్ బి.సి.లకే ఎందుకు కల్పించడం అర్థం లేదా ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా ప్రభుత్వాలు ఇంత చిన్న విషయంలో కూడా బి.సి లకు అన్యాయం చేశారని విమర్శించారు. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీలో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాలిగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి. ఈ సమావేశంలో విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి, ముత్యం వెంకన్న, , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, యాదగిరి, కళాబృందం రామలింగం, డప్పు స్వామి కలిమల నరసింహ, ఎడ్ల మహాలింగం, నరేష్ ముదిరాజ్, అంజి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్

**మందమర్రి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్‌లో మందమర్రి ఏరియాకు చెందిన ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్‌ను మంగళవారం నిర్వహించారు. సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 90 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 123 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు నిర్వహించిన కౌన్సెలింగ్‌లో అర్హత, సీనియారిటీ ఆధారంగా 15 మంది ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్) ఆర్. వీణ, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు పర్యవేక్షించారు. అధికారులు కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.

## బక్రీద్ పండుగకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, గోల్కొండ హిల్స్ ప్రెసిడెంట్ ఖుర్షీద్, గోల్డెన్ వ్యూ ప్రెసిడెంట్ ఫయీజ్, అల్కాపూర్ ప్రజలతో కలిసి నార్సింగి డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణికొండ, నెక్నాంపూర్ పరిధిలోని ముస్లింలు పవిత్ర బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభ్రాతత్వం, సర్వమానవ సంక్షేమాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పరిశుభ్రత, ప్రజారోగ్యం, పరిసరాల పరిరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమన్నారు. ఈ నేపథ్యంలో ది సిటిజన్స్ కౌన్సిల్ ఇప్పటికే ప్రజల్లో వ్యర్థాల సరైన నిర్వాహణ, పరిశుభ్రత, బాధ్యతాయుతమైన వ్యర్థాల పారవేతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బక్రీద్ సందర్భంగా శానిటరీ బ్యాగుల పంపిణీ, అదనపు పారిశుద్య సిబ్బంది ఏర్పాటు, ప్రత్యేక వాహనాల నియామకం, వ్యర్థాల సకాలంలో సేకరణకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐఐఐటీ జంక్షన్ వద్ద రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ.....



**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మంగళవారం గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మిస్తున్న మల్టీ లెవల్ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సైబరాబాద్ ట్రాఫిక్ విభాగ అధికారులు నిర్మాణ పనులు జరుగుతున్న తీరును సీపీ కు వివరించారు. జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించిన సీపీ, నిర్మాణ కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ముఖ్య ప్రాంతాల్లో సరైన సూచిక బోర్డులు, బ్యారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సిబ్బందిని అవసరమైన ప్రాంతాలులో నియమించాలని సూచించారు. ప్రాజెక్టు పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్శనలో సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, సిఎంసి ఇంజినీరింగ్ విభాగ అధికారులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల తిమ్మరావుపేట మీద గా తరలింపు ఎస్కేప్ చేస్తున్న జిల్లా మంత్రులు

### గోదావరి జలాల తరలింపు లో అన్యాయం చేస్తే సహించం ..తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సీతారామ ప్రాజెక్టు నుంచి వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాల తరలింపు అనేక మల్లుపుల తిరుగుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం తిమ్మరావుపేట రాయమాదరం మధ్య ఉన్న సాగర్ లెఫ్ట్ కెనాల్ ఎస్కేప్ వద్ద రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఏన్కూరు మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాల తరలింపు కు సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి కేసుపల్లి బురధరాఘుపురం మీద గా సాగర్ లెఫ్ట్ కెనాల్ కు తిమ్మరావు పేట వద్ద అనుసంధానం చేయాలని ఇంజినీరింగ్ నిపుణులు డిజైన్ చేయగా జిల్లా మంత్రులు ఒత్తిడి మేరకు దానిని హిసోభనగర్ నుంచి హిమామ్నగర్, పై నుంచి ఏన్కూరు, రేపల్లవాడ మధ్య నుంచి ఏన్కూరు దిగువ భాగంలో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం ద్వారా సాగర్ లెఫ్ట్ కెనాల్ కు అనుసంధానం చేయడం జరిగింది. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ ఏన్కూరు దగ్గర అనుసంధానం చేయడం ద్వారా తిమ్మరావుపేట మీద గా సాగర్ ఎస్కేప్ ద్వారా గోదావరి జలాల తరలింపు చేస్తామని గత వానాకాలం సీజన్లో మంత్రులు ఒకరోజు గోదావరి జలాల విడుదల చేశారు అని అన్నారు. ఈ సీజన్ నుంచి గోదావరి జలాల తరలింపు మరో మార్గం ద్వారా చేయుటకు జిల్లా మంత్రులు ప్రయత్నం చేయడం జరుగుతుంది అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అన్నారు, ఆ నిధులు ఖర్చు కూడా మంత్రులు ఇష్టానుసారం చేయడం వల్ల పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసే పనులు మాత్రం ముందుకు సాగడం లేదని అన్నారు, ప్రధాన కాలువలు నిర్మాణం కోసం భూ సేకరణ కూడా చేయకుండా గత ప్రభుత్వం లో పూర్తి చేసిన పనులు ఆధారంగా సాగర్ ఆయకట్టు పరిధిలో కొని మండలాలకు గోదావరి జలాల వర్షాకాలంలో తరలింపు చేసి రైతులను మోసం చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు అని అన్నారు, తిమ్మరావపేట ఎస్కేప్ వద్ద నుంచి నీటి తరలింపు మూలంగా కొణిజర్ల మండలం లో, ఏన్కూరు మండలం లో సాగర్ ఆయకట్టు కు పూర్తి స్థాయిలో గోదావరి జలాల అందించే అవకాశం ఉందని అన్నారు, గోదావరి జలాల కామేపల్లి కారేపల్లి మండలాల్లో భూములకు అందించాలంటే చిమ్మలపాడు, పాపకొల్లు గుట్టల్లో అండర్ టేనల్ నిర్మాణం పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు, కేవలం ఆర్థిక లబ్ధి జరిగే మట్టి పనులు కు ప్రధాన ప్రాధాన్యం ఇస్తున్నారు అని అలాకాకుండా మొత్తం జిల్లా ప్రయోజనం దృష్టిలో ఉంచుకొని మంత్రులు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం నాయకులు కాట్రాల బిక్షం, వేల్పుల సంజీవరావు మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె జానీ మాజీ సర్పంచ్లు కొడెం బిక్షం ముక్తి లక్ష్మీనారాయణ రాము కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలతో జీవితాలు ఆగం.. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

### జగిత్యాల అర్బన్ సెక్టార్-2 లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' ఉమెన్స్ వీక్ కార్యక్రమం

### బాల్య వివాహాలు, పోక్సో చట్టం, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లల జీవితాలు అర్ధాంతరంగా ఆగం అవుతాయని, చట్టప్రకారం అది తీవ్రమైన నేరమని 15వ వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు అన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 2026' ఉమెన్స్ వీక్‌లో భాగంగా ఆదివారం జగిత్యాల అర్బన్ టు సెక్టార్ పరిధిలోని ఉప్పరి పేట ఇంద్రానగర్ ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో "బాల్య వివాహం – బతుకు ఆగం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ సరిత రమేష్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. పిల్లలు టీవీలు చూడడం తగ్గించేలా చూడాలని, కేవలం వారి చదువుకు ఉపయోగపడే కార్యక్రమాలను మాత్రమే చూపించాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు.

**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు:**

కార్యక్రమంలో సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు, 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు పెళ్లిళ్లు చేయడం 'బాల్య వివాహ నిరోధక చట్టం 2006' ప్రకారం నేరమన్నారు. శారీరక, మానసిక పరిపక్వత లేని వయసులో వివాహాలు చేయడం వల్ల చట్టపరంగా పెద్ద పెద్ద శిక్షలు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. సమాజంలో మంచి ప్రవర్తన గల పిల్లలుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులదేనని, కేవలం ఆడపిల్లలనే కాకుండా మగ పిల్లలను కూడా పద్ధతిగా పెంచాలని పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే ప్రభుత్వ చట్టాలను, సూచనలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.

**1098 హెల్ప్‌లైన్ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి:**

డీసీపీయూ (DCPU) లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ (రాజ్యూరా) శ్రీకన్య గారు మాట్లాడుతూ.. బాల్య వివాహ నిరోధక చట్టంతో పాటు పోక్సో (POCSO) చట్టం, డ్రగ్స్ నిర్మూలన, చట్టబద్ధమైన దత్తత (Adoption) ప్రక్రియలపై అవగాహన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ మమత గారు మాట్లాడుతూ.. 18 ఏళ్ల లోపు పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా, ప్రమాదం పొంచి ఉన్నా వెంటనే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని, ధైర్యంగా ముందుకు రావాలని మహిళలకు, బాలికలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ (రాజణూరా) రాజశ్రీ కూడా బాల్య వివాహాలు, డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను వివరించారు.

**విజయవంతమైన కార్యక్రమం:**

ఈ అవగాహన సదస్సులో ఏసీడీపీఓ రాజశ్రీ, సూపర్వైజర్ మమత, ఎల్‌సీపీఓ శ్రీకన్య, అంగన్వాడీ టీచర్ ఆర్. లక్ష్మి, ఆయా తులసమ్మ, ఆశా వర్కర్ స్వరూప, కిషోర్ బాలికలు, వారి తల్లిదండ్రులు, అంగన్వాడీ హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

కేశంపేట,(క్రైమ్ మిర్రర్): సామాజిక న్యాయం రాజ్యాధికారం కై ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 28 న షాద్ నగర్ లో నిర్వహిస్తున్న "ఎవరి కులం ఎంతో వారికంత వాటా" నే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల జేఏసీ కోఆర్డినేటర్ మహిపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ హాజరవుతున్నారని, ఈ సభకు రంగారెడ్డి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ..పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని మెరుగైన వైద్యం అందించడం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వము యొక్క ముఖ్య లక్షణం అని పరికి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా రోగులకు వేగవంతమైన నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా 27 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక వసతి సౌకర్యాలతో నిర్మిస్తున్న 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అత్యవసర చికిత్స, డయాలసిస్‌తో పాటు ఆధునిక వైద్య సేవలను పేద ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ ఆస్పత్రిని అత్యున్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, అధికారులు ,ప్రజాప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

## ప్రభుత్వ పథకాల కోసం 12 అంకెల డిజిటల్ ఐడీ.. రైతువేదికలు, మీ-సేవా కేంద్రాల్లో ఉచిత నమోదు

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 26 :** తెలంగాణలో భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని వ్యవసాయశాఖ స్పష్టం చేసినట్లు మిర్యాలగూడ వ్యవసాయశాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఏఓ ఎం. ఋష్యేంద్రమణి తెలిపారు. స్థానిక రైతువేదికలో నిర్వహించిన వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈఓలు) సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేకమైన 12 అంకెల డిజిటల్ ఐడీ లభిస్తుందని, ఇది ఆధార్ కార్డు తరహాలో ఉపయోగపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో రైతుబంధు, పీఎం కిసాన్, పంటల బీమా, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు తదితర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని రైతువేదికల ద్వారా వ్యవసాయ విస్తరణాధికారులు ఉచితంగా నమోదు ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. అలాగే మీ-సేవా కేంద్రాల్లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. నమోదుకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు అవసరమని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓలు ఎండీ షఫీ, గోపి, రమేష్‌తో పాటు రైతులు యాదమ్మ, వీరయ్య పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి

## రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కె.రామకృష్ణ



**గండిపేట(క్రైం మిర్రర్):** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని రాజేంద్రనగర్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం ఓఆర్ఆర్ రహదారి వినియోగదారులకు ట్రాఫిక్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతను సంబంధించిన సూచనలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఓఆర్ఆర్‌పై వాహనాలను పార్కింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. ఇది తీవ్రమైన రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. వేగంగా ప్రయాణించే వాహనాలకు ఆటంకం కలిగిస్తుందన్నారు. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుందన్నారు. లేన్ క్రమశిక్షణను తప్పనిసరిగా పాటించాలన్నారు. అవసవ్య దిశలో వాహనాలు నడపవద్దు అన్నారు. మోటరు వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో సి.హెచ్.రాజు, ఐఆర్‌బీ అధికారులు, ఔటర్ రింగ్ రోడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగ సందర్భంగా తాగునీటి సరఫరాలో

# అంతరాయం లేకుండా చూడాలి



**ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు**

గండిపేట(క్రైం మిర్రర్): బక్రీద్ పండుగ సందర్భంగా నార్సింగి సర్కిల్ మణికొండ, నెక్నాంపూర్ ప్రజలకు తగినంత తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి సూచనల మేరకు ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహమ్మద్, గోల్కొండ హిల్స్ ప్రెసిడెంట్ ఖుర్షీద్, గోల్డెన్ వ్యూ ప్రెసిడెంట్ ఫయాజ్, కాలనీల వాసులు నార్సింగి సర్కిల్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పండుగ సమయంలో గృహ అవసరాలు, పరిశుభ్రత నిర్వహణ, ఇతర అవసరాల దృష్ట్యా నీటి వినియోగం సాధారణ రోజుల కంటే అధికంగా ఉంటుందన్నారు. ఇటీవల అపార్ట్‌మెంట్లు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు, కొత్త నివాస ప్రాంతాల సంఖ్య పెరగడంతో నీటి అవసరం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా అదనపు తాగునీటి సరఫరా, అన్ని ప్రాంతాలకు సమాన నీటి పంపిణీ, నీటి కొరత నివారణ చర్యలు, అవసరమైతే ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పండుగను సంతోషంగా జరుపుకునేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కారాగార శిక్ష



గండిపేట(క్రైం మిర్రర్): బాలికను అత్యాచారం చేసిన నిందితుడికి కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రబోడ ప్రాంతానికి చెందిన చిలుకూరు సందీప్‌కుమార్ అలియాస్ శ్యామ్(20) ఓ ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్నాడు. రాజేంద్రనగర్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జీ కోర్టులో విచారణ పూర్తి చేసి తీర్పు వెల్లడించారు. నిందితుడికి 20 ఏళ్ల కారాగార శిక్ష, 50 వేల జరిమానా విధించింది. బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం మంజూరు చేసింది.

# మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం



**మంచిర్యాల,మే 26 (క్రైమ్ మిర్రర్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మేయర్ దర్ణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేశ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత కారణంగా జిల్లాలో రక్త నిల్వలు తగ్గిపోతున్నాయని, ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సూచనల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కేవలం ఒక సంస్థ మాత్రమే కాకుండా సమాజానికి సేవలందించే వేదిక అని మేయర్ అభివర్ణించారు. భవిష్యత్తులో కూడా రక్త కొరత ఏర్పడినప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. రక్తదానానికి ముందుకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, కార్మికులను మేయర్ అభినందించారు. రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, బ్లడ్ బ్యాంక్ వైద్యుడు డాక్టర్ ప్రేమ్‌సాయి, కమిటీ సభ్యులు శంకర్ వర్మ, కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు తలుపులు మూసిన మున్సిపల్!

## ప్రజాస్వామ్య విలువలు ఎక్కడంటూ పాత్రికేయుల ప్రశ్న




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 26: మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు పాత్రికేయులను అనుమతించకపోవడంపై జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలోనూ ఇదే తరహా విధానం కొనసాగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలకవర్గం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. కౌన్సిల్ సమావేశాలకు మీడియాను ఆహ్వానించకుండా, సమావేశాల అనంతరం మాత్రమే తీర్మానాల వివరాలు వెల్లడించాలనే విధానం అమలవుతుండటం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇది పత్రికా స్వేచ్ఛకు విరుద్ధమని జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. అవినీతి నిరోధక శాఖ నిర్వహించిన సోదాలు, అవినీతి అంశాలపై వెలువడిన అధికారిక ప్రకటనలను కూడా వార్తలుగా ప్రచురించడాన్ని తప్పుగా చూడడం సరైంది కాదని, అయితే అలాంటి అంశాల కారణంగా మీడియాను మున్సిపల్ పరిపాలన నుంచి దూరం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు మీడియా కీలకమని, కౌన్సిల్ సమావేశాలకు జర్నలిస్టులను తప్పనిసరిగా ఆహ్వానించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మీడియా హక్కులను గౌరవించాలని కోరుతున్నారు.

# బాల్యవివాహాల నిర్మూళన ప్రతి ఒక్కరి బాధ్యత



**గండిపేట(క్రైం మిర్రర్):** బాల్య వివాహం మానవ హక్కుల ఉల్లంఘన మాత్రమే కాదు, ఒక తరం భవిష్యత్తు చిదిమేసే సామాజిక విపత్తు అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూళనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు నిండని అమ్మాయిలకు, 21 ఏళ్లు నిండని అబ్బాలకు పెళ్లిళ్లు చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకం అన్నారు. ఆధునిక కాలంలో చట్టాలు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ, భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఈ దురాచారం ఇంకా కొనసాగుతునూనే ఉండటం విచారకరమన్నారు. చాలా కుటుంబాలు ఆడపిల్లను ఆర్థిక భారంగా భావిస్తారు, త్వరగా పెళ్లి చేస్తే బాధ్యత తీరిపోతుందనే తప్పుడు ఆలోచన దీనికి ప్రధాన కారణమన్నారు. తల్లిదండ్రుల్లో అక్షరాస్యత లేకపోవడం, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన లేకపోవడం, సామాజిక ఆచారాలు, నమ్మకాలు పిల్లలను పెద్దవారైతే పెళ్లి చేయడం కష్టం అనే పాతకాలపు నమ్మకాలు, భద్రతాకారణాల నెపంతో త్వరగా వివాహం జరిపిస్తుంటారన్నారు. మగపిల్లల చదువుకు ఇచ్చే ప్రాధాన్యత ఆడపిల్లల చదువుకు ఇవ్వడం లేదన్నారు. ఆడపిల్లలు వంటింటికే పరిమితం కాదు, దేశ ప్రగతికి మూలస్తంభాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించి, వారికి ఉజ్వల భవిష్యతను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ పథకాలను, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అడ్డుకోవాలన్నారు. చైల్డ్? లైన్ నంబర్ 1098, పోలీసు హెల్ప్?లైన్ 100, 112, 181లకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహల నిర్మూళనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎం టి.చంద్రకళ, ఏఎన్ఎం శిరిషా, వసంతా, జుబిదా, సి.విజయలక్ష్మి, జి.నిర్మలమ్మ, భూదేవి, బి.మణిగౌడ్, ఆర్పీ అమీనాబేగం, మమత, లక్ష్మినర్సింహ్మాశర్మ, శ్రావణ, మాధవి, సంగీత, సుమిత్ర, అనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత పద్మశాలి నియామకం



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత పద్మశాలి నియమితులైయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పదవి వచ్చిందని రిలాక్స్ కావదని ప్రజల కోసం పని చేయాలని, పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. చేనేత అభివృద్ధి కోసం పాటుపడడంతో పాటు నేత సామాజిక వర్గాలను కాంగ్రెస్ పార్టీకి దగ్గర చేయాలని సీఎం కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోని మండలాలతో కలిసి పని చేయాలని, అట్టడుగున ఉన్న బాధితులను ప్రభుత్వ పథకాల ద్వారా చేరవేయాలని కోరారు. ఈ సందర్భంగా తనకు తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు





# సైబర్ బాధితులకు సత్వర న్యాయం: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

- రూ.50 వేల లోపు నష్టాలకు త్వరిత రీఫండ్ చర్యలు
- మనీ రిస్టోరేషన్ పోర్టల్ వినియోగంపై దృష్టి
- మిస్సింగ్ కేసులపై ప్రత్యేక బృందాల ఏర్పాటు
- పెండింగ్ కేసులు త్వరగా ఛేదించాలి ఎస్‌హెచ్‌ఓలకు సూచన
- కోర్టు కార్యకలాపాలన్నీ సీఎంఎస్‌లో రోజువారీ అప్‌డేట్
- నైట్ బీట్, పెట్రోలింగ్‌పై కఠిన పర్యవేక్షణ
- జీపీఎస్ వ్యవస్థ పనితీరును పరిశీలించాలి
- నేరాల నియంత్రణకే ప్రాధాన్యం -- అదనపు ఎస్పీ
- చార్జిషీట్లు గడువులోగా దాఖలు చేయాలని సూచన






**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 26:** సైబర్ నేరాల బాధితులకు వేగవంతమైన సేవలు అందించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఫంక్షన్ వర్టికల్ దృశ్య సమీక్ష సమావేశంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ రైటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల్లో రూ.50 వేల లోపు డబ్బు కోల్పోయిన బాధితులకు మనీ రిస్టోరేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా త్వరితగతిన రీఫండ్ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ కేసులను వేగంగా ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశించారు. కోర్టు డ్యూటీ అధికారులు కోర్టు మానిటరింగ్ సిస్టమ్ లో ప్రతి రోజు కోర్టు కార్యకలాపాలు, విచారణలు, సమన్లు, సీసీ నంబర్ల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడం కంటే ముందుగానే నివారించడం మరింత ముఖ్యమని అన్నారు. జిల్లాలో నైట్ బీట్, పెట్రోలింగ్ వ్యవస్థపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, పెట్రోలింగ్ వాహనాల్లో ఏర్పాటు చేసిన జీపీఎస్ వ్యవస్థ పనితీరును ఎస్‌హెచ్‌వోలు నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్స్ ప్రతి కేసు వివరాలను సమయానుకూలంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్దేశిత గడువులో చార్జిషీట్లు దాఖలు చేసేలా ఎస్‌హెచ్‌ఓలకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి4సి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రవి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యం కల్పించాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యం కల్పించాలని బండ్లగూడ జాగీరు మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, పాపయ్యయాదవ్‌లు కోరారు. నాయకులు మస్తాన్ ఆలీ, రహ్మాన్ షరీఫ్, నవాజ్ హుస్సేన్‌లతో మంగళవారం జలమండలి డీజీఎం జోహర్ ఆలీని కలిసి నీటి సమస్యలపై వివరించారు. ప్రత్యామ్నాయ రోజులలో తాగునీటి సరఫరా, తక్కువ నీటి ఒత్తిడి, పాత నీటి పైపుల స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేయడం, ఇతర నీటి సంబంధిత సమస్యలపై చర్చించారు. రాబోయే ఈద్--ఉల్--అదా పండుగ సందర్భంగా నివాసితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అదనపు తాగునీటి సరఫరా కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. దీనికి డీజీఎం సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

# రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ సెన్సెస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా సెన్సెస్ హౌసెస్ కేటాయిస్తుంది

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యయ సంఘం(తపస్) రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు మదగని బాలకృష్ణ



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ అధికారులు సెన్సెస్ 2027 నిబంధనలకు విరుద్ధంగా సెన్సెస్ హౌసెస్ కేటాయించిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యయ సంఘం(తపస్) రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు మదగని బాలకృష్ణ అన్నారు. సెన్సెస్ 2027 నిబంధనల ప్రకారం ఒక ఎన్యూమరేటర్‌కు 150--180 సెన్సెస్ హౌసెస్ కేటాయించడం చేయాలన్నారు. కానీ జీహెచ్‌ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్‌లో దీనికి విరుద్ధంగా 400--800 వరకు సెన్సెస్ హౌసెస్ కేటాయించడం జరుగుందన్నారు. మహిళా ఎన్యూమరేటర్లు గణన గృహాల సంఖ్య 780 నుంచి తగ్గించమని అడిగితే ఇచ్చినవన్నీ చెయాల్సిందే అంటూ బెదిరింపులకు పాల్పడుతూ సెన్సెస్ గ్రూప్‌లలో తప్పుడు సమాచారంతో ఎన్యూమరేటర్‌ల పేర్లను ప్రస్తావిస్తూ వాయిస్ మెసెజస్‌లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదు, ఎక్కువ హౌసెస్ ఇవ్వడం వల్ల ఒత్తిడిలో తప్పులు దొర్లి, సమాచారం తప్పు అయ్యే పరిస్థితి ఏర్పడవచ్చు కాబట్టి దీనిని పరిగణనలోకి తీసుకోని సెన్సస్ 2027 ప్రకారం గణన గృహాలను వచ్చేలా చూసి, ఎన్యూమరేటర్‌లకు సపోర్ట్ చేసి వాళ్ల విధులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

# కోకాపేట కొత్తచెరువు వద్ద అక్రమాల తొలగించిన హైడ్రా



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి సర్కిల్ కోకాపేటలో కొత్త చెరువు కబ్జాలను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి 72 ఎకరాలు. అభివృద్ధి మాటున చెరువు మధ్యలోంచి కట్టకట్టి ఎగువున ఉన్న 20 ఎకరాలకు పైగా ఉన్న భూమిని కొంతమంది రియల్టర్లు కబ్జా చేశారు. ఫెన్సింగ్‌లు వేసి కొందరు, రేకుల ప్రహరీలతో మరి కొందరు ఆక్రమణలకు పాల్పడ్డారు. వీరి కబ్జాలకు చెరువు మధ్యలో నిర్మించిన కట్ట ఆసరాగా మారింది. మరోవైపు గోల్డ్ ఫిష్ విల్లాలను నిర్మించిన రియల్టర్ కబ్జాలకు పాల్పడ్డాడు. తన పరిధి వరకూ విల్లాలు నిర్మించి ఓపెన్ ఏరియాగా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని వినియోగించేశాడు. చెరువులో మట్టి పోసి ఏకంగా బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టులను నిర్మించాడు. పిల్లల ప్లే ఏరియాను కూడా చెరువు పరిధిలోనే ఏర్పాటు చేశాడు. ఇలా 1.09 ఎకరాల మేర చెరువును ఆక్రమించేసి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా మంగళవారం తొలగించింది. చెరువు హద్దులను నిర్ధారించి ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసింది. అలాగే చెరువు ఎగువ భాగంలో కూడా 20 ఎకరాలకు పైగా ఆక్రమణలను తొలగించి హద్దులు నిర్ణయించింది. భవిష్యత్తులో కబ్జాలకు అవకాశం లేకుండా హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఇలా రూ. 2200 కోట్ల రూపాయల విలువైన భూమిని హైడ్రా కాపాడింది.

# సకాలంలో స్పందించిన అధికారులు

### ఎన్‌ఆర్‌ఐ కాలనీవాసుల హర్షం!

నిజాంపేట్, మే 26 (క్రైమ్ మిర్రర్): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ ఎన్‌ఆర్‌ఐ కాలనీ ఝాన్సీ లక్ష్మీబాయి పార్కు పరిసరాల్లో వీధి కుక్కలు తీవ్ర కలకలం సృష్టించాయి. పార్కుకు వచ్చే స్థానిక మహిళలు, ముఖ్యంగా చిన్న పిల్లలపైకి ఈ కుక్కలు గుంపులుగా ఉరుకుతూ భయాందోళనలకు గురిచేస్తున్న ఉదంతాన్ని కాలనీ నాయకుడు బొట్ల తిరుపతి గమనించారు. ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన ఆయన, మంగళవారం తక్షణమే నిజాంపేట్ మున్సిపల్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ బాసిత్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ?ఫిర్యాదుపై వెటర్నరీ అధికారి మెరుపు వేగంతో స్పందించారు. వెంటనే డాగ్ స్క్వాడ్ సిబ్బందిని వాహనంతో సహా పార్కు వద్దకు పురమాయించారు. సిబ్బంది రంగంలోకి దిగి, కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలను చాకచక్యంగా పట్టుకుని అక్కడి నుండి తరలించారు. ?దీనితో ఎన్‌ఆర్‌ఐ కాలనీ వాసులు పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యను సకాలంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన కాలనీ నాయకుడు బొట్ల తిరుపతికి, వేగంగా స్పందించి చర్యలు తీసుకున్న వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ బాసిత్, మున్సిపల్ సిబ్బందికి ఎన్‌ఆర్‌ఐ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# సమతుల్య ఎరువుల వాడకంతోనే అధిక దిగుబడులు

### వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎ. గోపాల కృష్ణ రెడ్డి, పుష్పాంజలి




**ఆత్మకూరు(ఎం),మే26/క్రైమ్ మిర్రర్:** భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, సంతోష్ నగర్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మేరా గావ్ మేరా గౌరవ్ అవగాహన కార్యక్రమం మండలంలోని చాడ గ్రామంలో నిర్వహించారు. మట్టి ఆరోగ్య యాజమాన్యం మరియు సమతుల్య ఎరువుల వాడకం అనే అంశంపై రైతులకు ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ హార్టికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎ. గోపాల కృష్ణ రెడ్డి, సోయిల్ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పాంజలి మాట్లాడుతూ.. రైతులు తమ భూముల్లో విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం తగ్గించాలని సూచించారు. మట్టి పరీక్షలు చేయించుకుని, భూమిలో ఉన్న పోషకాల లోపాలను బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వేసుకున్నప్పుడే తక్కువ ఖర్చుతో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. తోటల పెంపకంలో మరియు మెట్ట పంటల సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, స్థానిక సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెల్లిమెల్ని భూమయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ లపై షాపులు పెడితే చర్యలు తప్పవు --- ట్రాఫిక్ సి ఐ ప్రమోద్ కుమార్

### ట్రాఫిక్ నిబంధనలు పాటించండి....ప్రయాణికులను సహక రించండి.....!

### షాప్ యజమానులకు పలు సూచనలిచ్చిన ట్రాఫిక్ పోలీసులు



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ జోన్ పరిధిలో తుక్కుగూడ ప్రధాన రహదారిపై రోజు రోజుకు వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా అవుతుండడంతో ట్రాఫిక్ నియత్రణపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి పెట్టారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు వెళ్ళే వాహనాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.తుక్కుగూడ బస్ ప్రాంగణంలో కొంతమంది తోపుడు బండ్లు,బట్టల షాపులు పెట్టి బస్సులు రాకుండా అడ్డుగా పెట్టడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు,తుక్కుగూడలో ప్రధాన రోడ్డు పక్కన షాపులు పెట్టడంతో పాటు ఫుట్ పాతులను సైతం ఆక్రమించి షాపులు పెట్టడంతో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు అంతరాయం కలుగుతున్నాయి,ప్రజలకు ఇబ్బందులు పెట్టే విధంగా ఫుట్ పాతులను ఆక్రమించి షాపులను ముందుకు,రోడ్డుపై పెడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ షాప్ యజమానులకు సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహన దారుల పై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ లు,కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు: సిఐటియు

### కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 24: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య విమర్శించారు. జిన్నారం క్లస్టర్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత వేతనాల సవరణ జరగడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను ప్రభుత్వం పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాలను మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలుగా మూడు జోన్లుగా విభజించి వేర్వేరుగా ప్రకటించడం, అలాగే బేసిక్ కరువుభత్యం ను సరైన విధంగా పరిగణించకపోవడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. 2020--21 లో గత ప్రభుత్వం హయాంలో కనీస వేతనాల సలహా మండలి ఒక అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.18,019 కనీస వేతనం ఇవ్వాలని సిఫార్సు చేసిందని, అయితే ప్రస్తుతం రూ.16,000 మాత్రమే ప్రకటించడం అన్యాయమని పేర్కొన్నారు. 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రోయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం శాస్త్రీయంగా లెక్కిస్తే కనీస వేతనం రూ.32 వేల వరకు ఉండాలని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల డిమాండ్లు, సలహా మండలి సిఫార్సులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వేతనాల పెంపును సవరించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు శ్రీధర్ రావు, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జగన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.